

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 31 • పేజీలు : 8 • గురువారం 31 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


ఆంధ్రపత్రిక పాఠకులకు,
శ్రేయోభిలాషులకు, ప్రతినిధులకు
దీపావళి శుభాకాంక్షలు
దీపావళి సందర్భంగా ఆంధ్రపత్రిక కార్యాలయానికి
నేడు సెలవు. కావున రేపు పేపర్ వెలువడదు.
పునః ప్రారంభం 2.11.2024 (శనివారం)
ఇట్లు : వల్లభదాసు మాధవరావు, సీఈఓ

## అయోధ్యలో అట్టహాసంగా
# దీపోత్సవం



◆ 25 లక్షల దీపాల వెలిగింపుతో గిన్నిస్ రికార్డు
◆ అయోధ్య రామాలయ ప్రతిష్ఠ తరవాత తొలి ఉత్సవం
◆ దీపహారతితో ధగధగలాడిన సరయూ తీరం
◆ దీపోత్సవాన్ని ప్రారంభించిన సిఎం యోగి

దీపావళి పండుగను పురస్కరించుకొని అయోధ్యలో ఆధ్యాత్మిక శోభ వెల్లు విరిసింది. అయోధ్య భవ్య దీపోత్సవంలో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు. సరయూ నది ఒడ్డున 28లక్షల దీపాలను వెలిగించారు.లేజర్, డ్రోన్ షోలు ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళా ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో నమోదు కోసం దీపోత్సవంలో భాగంగా వెలిగించిన దీపాలను డ్రోన్ల సహాయంతో లెక్కిస్తున్నారు.అంతకుముందు రాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడి వేషధారులు కొలువు దీరిన రథాన్ని లాగారు.



**అయోధ్య, అక్టోబరు 30 :** రామప్రతిష్ఠ తరువాత వచ్చిన దీపావళి వెలుగులతో అయోధ్య ధగధగలాడింది. సరయూ తీరం పులకించింది. భక్తజనం పరశించింది. దీపోత్సవంతో అయోధ్య వెలుగులు విరజిమ్మింది. దీపావళి సందర్భంగా అయోధ్యలోని సరయూ నది తీరాన దీపోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. లక్షల మిగతా 7లో






## ప్రజల జీవితంలో కొత్త వెలుగు
# నింపాలి..



◆ తెలుగు ప్రజలకు చంద్రబాబు దీపావళి శుభాకాంక్షలు
◆ సూపర్ 6 హామీల్లో భాగంగా దీపం 2.0 పథకంతో..
◆ దీపావళి పండుగను మరింత కాంతివంతం చేస్తున్నాం
◆ ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూసేందుకే ఉచిత సిలిండర్ల పథకం

**అమరావతి, అక్టోబర్ 30 (ఆంధ్రపత్రిక):** తెలుగు ప్రజలు దరికే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో ట్వీట్ మిగతా 7లో

## ఢిల్లీలో ఎపి భవన్ నిర్మాణం..

**- టెండర్లను పిలిచిన ఎపి ప్రభుత్వం**




**అమరావతి,అక్టోబర్ 30 (ఆంధ్రపత్రిక):** ఢిల్లీలో ఏపీ నూతన భవన్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధమైంది. 'రీ డెవలప్మెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ భవన్' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం డిజైన్లకు టెండర్లు పిలిచింది. రాష్ట్ర విభజన తర్వాత ఢిల్లీలో ఏపీ భవన్ విభజన జరిగింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు మిగతా 7లో

## కెనడా ఆరోపణలు అవాస్తవం



**- భారత హోంశాఖ మంత్రి అమిత్ షా**

**న్యూఢిల్లీ, అక్టోబరు 30 :** కెనడాలో ఉన్న సిక్కు వేర్పాటువాదల ఏరివేతకు ప్లాన్ వేసింది భారత హెూంశాఖ మంత్రి అమిత్ షా అని కెనడా ప్రభుత్వం ఆరోపించింది. ప్రధాని మోదీకి సన్నిహితుడైన అమిత్ షా సిక్కు వేర్పాటువాదులను టార్గెట్ చేసినట్లు ఆ దేశం పేర్కొన్నది. కెనడా చేసిన ఆరోపణలను మిగతా 7లో

## బంగారం ధరలు పరుగులు

**- దీపావళికి కలిసిరాని కాలం**
**- పెళ్లిళ్ల సీజన్ కోసం వ్యాపారుల చూపు**



**ముంబై,అక్టోబరు 30 :** దేశంలో బంగారం కొనుగోళ్లు తగ్గుతున్నాయి. ధరల కారణంగా బాగా డబ్బున్న వాళ్లు తప్ప పేద, మధ్యతరగతి ప్రజలకు బంగారం అందుబాటులో ఉండడం లేదు. బంగారం ఏకంగా 80వేలు దాటడం కలవరపెడుతోంది. పెళ్లిళ్ల సీజన్ మిగతా 7లో

## స్టేటస్‌కో ఉన్నది
# షేర్లపైనా?



◆ బెయిల్ రద్దుపై కుట్ర శతాబ్దపు జోక్
◆ ఎంవోయూపై సంతకం చేసిన వైఎస్ జగన్
◆ సండూర్,సరస్వతి షేర్లను ఎలా అమ్మారు?
◆ జగన్‌పై మండిపడ్డ షర్మిల

**అమరావతి,అక్టోబర్ 30 (ఆంధ్రపత్రిక):** ఏపీ మాజీ సీఎం జగన్ బెయిల్ రద్దుకు కుట్ర జరుగుతుందని పేర్కొనడం ఈ మిగతా 7లో

## ఈ-గవర్నెన్స్‌కు సహకారం
# అందించాలి

◆ ఎపిలో పెట్టుబడులు పెట్టాలని లోకేశ్ విజ్ఞప్తి
◆ ఎపిలో ఉన్న వనరుల గురించి విశ్లేషణ..
◆ ఏఐ పరిశ్రమల కోసం యువతకు శిక్షణ ఇవ్వాలి
◆ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వండి



**న్యూఢిల్లీ,అక్టోబర్ 30 :** అమెరికాలో పర్యటిస్తున్న ఏపీ మంత్రి నారా లోకేష్ లాస్ వెగాస్‌లో నిర్వహిస్తున్న ఐటి సర్వ్ సినర్జీ సమ్మిట్‌లో పాల్గొన్నారు. వివిధ కంపెనీ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని వారికి రిక్వెస్ట్ చేశారు. ఏపీలో మిగతా 7లో

## తితిదే ఛైర్మన్‌గా
# బీఆర్ నాయుడు



◆ 24 మందితో నూతన తితిదే పాలక మండలి
◆ ఉత్తర్వులు జారీ చేసిన ఎపి ప్రభుత్వం
◆ పాలక మండలి సభ్యులు వీళ్లే..

**అమరావతి,అక్టోబర్ 30 (ఆంధ్రపత్రిక):** తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) పాలక మండలి నూతన ఛైర్మన్‌గా మిగతా 7లో

## అమెరికా అధ్యక్ష
# ఎన్నికలు..!

◆ పోటాపోటీగా ప్రచారం చేస్తున్న ట్రంప్, కమలా
◆ ప్రవాసభారతీయుల ఓట్లపై ఇరు నేతల గురి..





**న్యూయార్క్,అక్టోబర్ 30** అమెరికా ఎన్నికలకు మరి కొన్నిరోజుల సమయమేఉండడంతో పోటాపోటీ ప్రచారం సాగుతోంది. అటు డొనాల్డ్ ట్రంప్ , ఇటు కమలా హ్యారిస్ ఇద్దరూ పోటాపోటీగా ప్రవాస భారతీయుల్ని ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ప్రవాస భారతీయుల ఓటు ఎటు అన్న చర్చ వస్తోంది. అమెరికా అధ్యక్ష ఎన్నికలు అంటే ప్రపంచం మిగతా 7లో








## ఎపిలో కరువు
# మండలాలివే..

- జాబితాను ప్రకటించిన ఏపీ ప్రభుత్వం
- తగిన చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశం -వర్షాభావ పరిస్థితుల కారణంగా 54 కరువు మండలాలు ప్రకటన






ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కను దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

# ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు


## అమావాస్యనాడు 'పున్నమిరోజు'

భారతీయ సంస్కృతిలో ప్రతి పర్వదినానికి ఒక విశిష్టత ఉంటుంది.సాంస్కృతిక వైభవ చిహ్నంగా వందల ఏళ్ళ నుంచి ఈ సంప్రదాయం సాగుతోంది.పల్లెలు,పట్టణాలు, నగరాలు,నిరుపేదలు,ధనికులు అనే తారతమ్యాలు లేకుండా జరుపుకొనే పండుగలలో 'దీపావళి' తొలి వరుసలో ఉంటుంది.దీపావళి అంటేనే దీపాల వరుస. అమావాస్య నాడు వచ్చే వెన్నెలరోజు.వేల మతాబులు వెలిగే రోజు. కోట్లాది దివ్వెలు ప్రభవించే రోజు.పెద్దలు సైతం పిల్లలు వలె ఆడుకొనే రోజు.చీకట్లను తొలగించుకొనే రోజు.వెలుగులు పూయించుకొనే రోజు.కటిక చీకటిలోనూ కాంతి రేఖలు చూసే రోజు.తిమిరంపై సవాలు విసిరే రోజు.పురాణాల ప్రకారం నరకాసురుడనే రాక్షసుడుని సంహరించిన మరనాడు,అతని పీడ వదిలినందుకు ప్రజలందరూ వేడుక జరుపుకొనే రోజు దీపావళి. దీనినే ఉత్తరాదివారు ' దివాలీ' అని అంటారు.పది తలల రావణుడిని మట్టుపెట్టి,సీతా సమేతంగా శ్రీరాముడు అయోధ్యలో అడుగు పెట్టిన రోజు రాజ్యంలోని ప్రజ మొత్తం పెద్ద ఎత్తున ఉత్సవం జరుపుకున్న రోజు.ఇలా దీపావళి చుట్టూ పురాణ,ఇతిహాస కథలుగాథలు ఎన్నో ఉన్నాయి. అధర్మంపై ధర్మం గెలిచి,దుర్మార్గుల మదమణచి సన్మార్గులు తలపైకెత్తి చూసిన రోజు కూడా ఇదే.చీకటిని పారద్రోలుతూ వెలుగులు విరజిమ్మే ఈరోజంటే అందరికీ ఎంతో ఇష్టం.పండుగ వైభవం పగలు కంటే రాత్రే ఎక్కువగా ఉంటుంది.దీపావళి ముందు రోజు చతుర్దశి,దానినే నరక చతుర్దశి అంటారు. నరకాసురుడిని చంపిన రోజు కాబట్టి ఆ పేరు వచ్చింది.ఆ మరనాడే అమావాస్య.దీనిని దీపావళి అమావాస్యగా పిలుచుకుంటాం.హిందువులు, సిక్కులు,జైనులు,బౌద్ధులు అందరూ ఈ పండుగను జరుపుకోవడం తరతరాల నుంచి వున్న ఆనవాయితీ. "దీపం జ్యోతి పరబ్రహ్మ – దీపం సర్వ తమోపహమ్ – దీపేన సాధ్యతే సర్వమ్– సంధ్యా దీప నమోస్తుతే"– ఈ శ్లోకం చాలా ప్రసిద్ధమైనది.దీపజ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా,దీపం అన్ని చీకట్లను పోగొట్టేదిగా,దీపపు వెలుగు సర్వాన్ని సాధించి పెట్టేదిగా భావిస్తూ,ఆ దీపాన్ని సంధ్య వేళ వెలిగించి నమస్కరించడం మన సంప్రదాయం.మహిళలందరూ చతుర్దశి నాడు మొదలు పెట్టి, కార్తీక మాసాంతం వరకూ సంధ్యా సమయంలో మట్టి ప్రమిదలతో దీపాలను వెలిగిస్తూ ఉండడం అనంతంగా వస్తున్న ఆచారం. దీపావళి శరదృతువులో వచ్చే పండుగ.దీపావళి నాడు మహాలక్ష్మీదేవిని విశేషంగా పూజిస్తారు.గోగునార కట్టలకు చిన్న చిన్న గుడ్డముక్కలు కట్టి వెలిగించడం నిన్న మొన్నటి వరకూ మనం పల్లెల్లో చూసేవాళ్ళం.ఆ సంప్రదాయం ఇప్పుడు సన్నగిల్లింది.నువ్వుల నూనెతో ప్రమిదలు వెలిగించి దీపలక్ష్మికి మనసారా నమస్కరించుకుంటే,సర్వ సంపదలు సిద్ధిస్తాయనే విశ్వాసం భారతీయ సనాతన సంప్రదాయంలో ఉంది.బాణాసంచాలు కాల్చడం ఈ పండుగ ప్రత్యేకత.వర్ష ఋతువులో ఏర్పడిన తేమ వల్ల పుట్టుకొచ్చే క్రిమికీటకాలు బాణాసంచా పొగలకు నశిస్తాయి.దీపావళి రోజున లక్ష్మీ పూజ చేసి,కొత్త ఖాతా పుస్తకాలు తెరచే సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోంది.చాలా సాధారణమైన రీతిలో మట్టిదీపాలు వెలిగించుకుంటూ, బాణసంచాలు కాల్చుకుంటూ మొదలైన సంబరాలు తర్వాత వెర్రితలలు వేశాయి.డబ్బున్న వాళ్ళకు,దర్పానికి పోయేవాళ్ళకు ప్రదర్శక వేడుకగా మారింది.నువ్వా? నేనా? అన్నట్లుగా రాత్రంతా లక్షలాది రూపాయల మందుగుండు సామాగ్రిని ఒక్కొక్క కుటుంబమే కాల్చే అట్టహాస సంప్రదాయం వచ్చేసింది.నేడు దీపావళి ఒక్కరోజు నాడే కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతుంది.ఇదొక పెద్ద పరిశ్రమగా మారింది.సుమారు 10లక్షల మంది ప్రత్యక్షంగా ఈ పరిశ్రమ పైనే ఆధారపడ్డారని సమాచారం.దేశంలో మందులు తయారుచేయడంలో తమిళనాడు ప్రాంతానికి చెందిన శివకాశి అగ్రగామిగా వెలుగొందుతోంది.90శాతం మార్కెట్ షేర్ ఈ ప్రాంతానికే దక్కుతుంది. కాలుష్య వ్యాప్తి ప్రమాదం, పిల్లలు,పెద్దల ఆరోగ్య భయం దృష్ట్యా దీపావళి మందులపై నిషేధం విధించాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది.చాలామంది కోర్టులకెక్కుతున్నారు. న్యాయస్థానాలు ఆచితూచి అడుగులు వేస్తున్నాయి. టపాసుల్లో వాడే బేరియం సాల్ట్ వినియోగాన్ని 2018లోనే సుప్రీంకోర్టు నిషేధించింది.పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా 'హరిత టపాసులు'ను మాత్రమే అనుమతించింది.తక్కువ కాలుష్య కారకాలుగా చెప్పే హరిత టపాసులను మూల్యాంకనం చేయడంలో వ్యవస్థలు వందశాతం విజయవంతం అవుతున్నాయా? అంటే లేదనే చెప్పాల్సివస్తుంది.దీపావళి సమయంలో జరిగే పేలుళ్ల ద్వారా ఎన్నో ప్రమాదాలు,మరణాలు సంభవించడం చూస్తూనే ఉన్నాం.వీటిని సంపూర్ణంగా అరికటడంలో అందరూ కలిసి సాగాలి.ఎంతో శాస్త్రీయమైన విధానాలతోనే మన పండుగలు,ఆచారాలు రూపకల్పన జరిగాయి.వాటి చుట్టూ ఎన్నో ప్రయోజనాలు, ఆరోగ్య రహస్యాలు ముడిపడి ఉన్నాయన్నది మరువరాదు.సంప్రదాయ ప్రస్థానంలో వెర్రితలలు వేళ్లూనుకోవడం వల్ల కొన్ని వేడుకల రూపురేఖలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని,జీవన స్థితిగతులను,సామాజిక పరిస్థితులను బేరీజు వేసుకుంటూ ఆరోగ్యకరమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవడం ఉత్తమ సంప్రదాయం.అందరి జీవితాల్లో గొప్ప వెలుగులు ప్రసరించు గాక – భారతీయ సంప్రదాయం నిత్యనూతనంగా ప్రభవించుగాక.

## ఉక్కుమనిషి 'సర్దార్'



సర్దార్ వల్లభభాయ్ పటేల్ పేరు వినగానే – దేశ స్వాతంత్ర్యం అనం తరం స్వదేశీ సంస్థానాల విలీనం అంశం ఎవరికైనా గుర్తుకొస్తుంది. 1948 సెప్టెంబర్ 18న హైదరాబాద్ నిజాం పైకి భారత సైన్యంతో దాడి చేయిం చి, రజాకార్లను పారద్రోలి, ఆ సంస్థానాన్ని ఇండియన్ యూనియ లో విలీనం చేసిన పటేల్ ఘనత అందరికీ స్ఫురణకు వస్తుంది. నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగించి, మీర్ ఉస్మాన్ ఆలీఖాన్ ను లొంగ దీసుకున్న మహా సాహసి మన 'సర్దార్'. 'ఉక్కుమనిషి'గా దేశ ప్రజ లంతా కీర్తించిన ఆయన 1875 అక్టోబర్ 31న గుజరాత్ లోని నడియాలో పటేల్ జవేరి భాయ్, లాడ్ దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించాడు. ఇంట్లో అన్నలు తనపై అధికారం చెలాయించిన క్రమంలో ఆయన తరుచూ ఎదురు తిరిగేవాడు. ఆ మనస్తత్వ ప్రభావమే పెద్దయ్యా క ఆయనలో స్పష్టంగా కనిపించింది. బాల్యంలో ఆకతాయిగా తిరుగుతూ చదువుపై అంతగా ధ్యాస పెట్టని పటేల్ ఏళ్ల వయసులో మాత్రం ఆంగ్లభాషపై మమకారం పెంచుకున్నాడు. నాలు గేళ్లు కష్టించి మెట్రిక్యులేషన్ పూర్తి చేశాక, జిల్లా ప్లీడర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి న్యాయవాద వృత్తిని చేపట్టారు. లండన్ వెళ్లి 'బారిస్టర్' చదవనిదే తనకు గౌరవం దక్కదని భావించి, మూడేళ్ళు శ్రమించి తగిన ధనాన్ని సంపా దించారు. సోదరుడు విఠల్ భాయ్ పటేల్ కోరికపై తాను సంపాదించిన డబ్బుతో అతడిని బారిస్టర్ చదివించారు. అన్న తిరిగి వచ్చాక, మళ్లీ సంపాదించిన డబ్బుతో లండన్ వెళ్లి బారిస్టర్ పూర్తి చేశారు. తాను చదివిన విద్యాసం స్థలో ఉత్తమ విద్యార్థిగా 57 పౌనుల బహుమానాన్ని పొందారు. స్వదేశం వచ్చాక సూటు, బూటు, హ్యాటు ధరించి అహమ్మదాబాద్ లో గొప్ప క్రిమినల్ లాయర్‌గా పేరు గాంచారు. లో ఒకరోజు స్నేహితులతో కలిసి క్లబ్లో పేకాడుతున్న సమయంలో గాంధీజీ అక్కడికి వచ్చి, జాతీయ పాఠశాలను నెలకొల్పేందుకు సహకరించా లని కోరారు. అపుడు గాంధీజీ వైపు పటేల్ కన్నెత్తైనా చూడ లేదు. అయితే, అదే ఏడాది గాంధీజీ అధ్యక్షత వహించిన 'గుజరాత్ కాంగ్రెస్ సభకు పటేల్ కార్యదర్శిత్వం వహించాల్సి వచ్చింది. అపుడు మహాత్ముని ప్రభావంతో పటేల్ జీవితం దేశానికి అంకితమైంది. 1918లో ఖైరా జిల్లాలో కరవు కారణంగా పన్ను మినహా యింపుఇవ్వాలని రైతులు చేసిన విజ్ఞప్తిని బ్రిటిష్ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఖైరా సత్యాగ్రహాన్ని పటేల్ విజయ వంతంగా పూర్తి చేయగా, తనకు సరైన అనుచ రుడు, కార్యదీక్షాపరుడు లభించాడని గాంధీ ప్రశంసించారు. ఆ తర్వాత అహమ్మదాబాద్ మున్సిపల్ చైర్మన్ గా 1928లో బార్డోలీ సత్యాగ్రహ సారథిగా, 1931లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా, 1912లో క్విట్ ఇండియా ఉద్యమంలో పటేల్ చురుకైన పాత్ర నిర్వహించారు. దేశ విభజన సమయంలో, భారత రాజ్యాంగ నిర్మాణంలో సంస్థానాల విలీనంలో పటేల్ నాయకత్వ పటిమ ఉప యోగపడింది.గాంధీజీ సహచరుడిగా, జైలులో ఆయనకు సంరక్షకు నిగా వ్యవహరించిన పటేల్ వాస్తవ దృక్పథంతో ఆలో చిస్తూ, అరుదైన వ్యక్తిత్వంతో దేశానికి సేవలందించారు. ఒకసారి కోర్టులో వాదిస్తున్న సమయంలో ఆయనకు టెలిగ్రాం రాగా, దానిని చదువుకుని కొద్దిసేపు కళ్లు మూసుకొని, ఏమీ కానట్లు తన వాదనను కొనసాగిం చారు. ఆ తర్వాత అందరికీ తెలిసింది– ఆయన భార్య మరణించినట్లు టెలిగ్రాంలో వర్తమానం ఉందని. దేశ విభజన వేళ– 'కుళ్లిన అవ యవాన్ని ఖండించి, మిగిలిన శరీరాన్ని కాపాడడమే మన కర్తవ్యం. దేశ విభజ నకు ఒప్పుకోకుంటే స్వాతంత్ర్యం వచ్చే అవకాశమే ఉండదు. మొత్తాన్ని కోల్పో వడం కంటే కొంత వదులుకోవడానికే నేను ఇష్టపడతాను' అని ఆయన చెప్పేవారు. బార్డోలి సత్యాగ్రహం సందర్భంగా– 'తక్కువ మాట్లాడండి, ఎక్కువ సాధించండి, విప్లవం.. అని కేకలు వేయకండి, అలా కేకలు వేసే నాయకులకు కొదవ లేదు. క్రమశిక్షణా శీలురైన అనుచరులు లేనిదే పోరాటం విజయవంతం కాదు. మంచి సైనికులుగా తయారుకండి' అని పటేల్ పిలుపునిచ్చారు కాగా, జాతీయోద్యమ సమయాన పటేల్ నెహ్రూతో విభేదించారు. 1938 నాటి కాంగ్రెస్ సదస్సులో నెహ్రూ ప్రవచించిన సోషలి జాన్ని పటేల్ వ్యతిరేకించారు. కేంద్ర హోం మంత్రిగా, ఉప ప్రధానిగా 1947 నుండి 1950 డిసెంబర్ 15న మరణించే వరకు పదవిలో ఉన్నారు. పటేల్ సేవలకు గుర్తింపుగా 1991లో 'భారతరత్న' పురస్కారం ప్రకటించింది.

రామ కిష్టయ్య సంగనభట్ల

# టీటీడీ చైర్మన్‌గా బి.ఆర్ నాయుడు



తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు నూతన చైర్మన్ గా శ్రీ బొల్లినేని రాజగోపాల్ నాయుడు ( 72 సం) నియమితుల య్యారు. టీవీ5 చైర్మన్ గా ఇరు తెలుగు రాష్ట్రాలకు సుపరిచి తులైన బిఆర్ నాయుడు స్వయంకృషి, పట్టుదల, ఆధ్యాత్మిక నిబద్ధతకూ ప్రతీక. మీడియా సంస్థ యజమానిగా, వ్యాపార వేత్తగా, సామాజిక కార్యకర్తగా, రాజకీయ స్పృహ ఉన్న పౌరు డిగా బీఆర్ నాయుడు సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు టిటిడి బోర్డు చైర్మన్ గా బిఆర్ నాయుడు నియా మకాన్ని ఆమోదించి అభినందనలు తెలిపారు.

**నేపథ్యం:**

చిత్తూరు జిల్లా పెనుమూరు మండలం దిగువ పూనేపల్లి గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించిన శ్రీ బి ఆర్ నాయుడు చిన్నతనం నుంచి పట్టుదల స్వయంకృషితో ఎదిగారు. తల్లి దండ్రులు మునిస్వామి నాయుడు– లక్ష్మిల ఆరుగురు సంతానంలో చివరివాడైన బి ఆర్ నాయుడు చిన్నతనం నుంచి ఏదో సాధించాలన్న తపనతో కృషి చేసేవారు. స్థానికంగా చదువు పూర్తి చేసిన శ్రీ నాయుడు తరువాత సాంకేతిక విద్య నేర్చుకొని బీహెచ్ఈఎల్ల్ – హైదరాబాదులో ఉద్యోగంలో చేరారు. యువ ఉద్యోగిగా బీహెచ్ఈఎల్ సాంస్కృతిక, సాహిత్య విభాగాల్లోనూ చాలా చురుకుగా పనిచేశారు. 12 వేలమంది ఉద్యోగులు ఉండే బిహెచ్ఇఎల్ సంస్థలో లిటరరీ సెక్రటరీగా, సాంస్కృతిక కార్యదర్శిగా చురుకైన పాత్ర పోషించారు. ఉద్యోగుల తరఫున సాహిత్య సాంస్కృతిక అంశాలపై ఒక ప్రత్యేక పక్ష పత్రిక కూడా బిఆర్ నాయుడు నడిపారు. ఉద్యోగుల వెల్ఫేర్, ఇతర అంశాలపై కూడా చాలా సామాజిక స్పృహతో మెలిగేవారు. బి ఆర్ నాయుడు సతీమణి విజయలక్ష్మి కూడా బీహెచ్ఈఎల్ లోనే పనిచేసారు.బిహెచ్ఇఎల్ లో పనిచేస్తున్న సమయంలోనే ఎన్టీ రామారావు రాజకీయ రంగ ప్రవేశాన్ని బలంగా కోరుకున్నారు. ఎన్టీఆర్ మొదటిసారి ముఖ్యమంత్రి అయిన వెంటనే ఆయనను పదవి నుంచి తప్పించేందుకు జరిగిన ప్రయత్నాలను బీఆర్ నాయుడు చాలా తీవ్రంగా వ్యతిరేకించారు. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ కొనసాగాలని కోరుతూ "ప్రజాస్వామ్య పునరుద్ధరణ" పేరున జరిగిన భారీ సభలు, ర్యాలీలు నిర్వహించిన సమయంలోనే శ్రీ బి.ఆర్ నాయుడు శక్తి వంచన లేకుండా చేసిన కృషితో చంద్రబాబుకు దగ్గరయ్యారు. అప్పటినుంచి పార్టీ కార్యకలాపాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ స్థానికంగా ప్రజా ప్రతినిధిగా కూడా పనిచేశారు.నిరంతర కృషివలుడైన శ్రీ బీఆర్ నాయుడు తర్వాత తన ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీ విరమణ చేసి వ్యాపార రంగంలో ప్రవేశించారు. ట్రావెల్ క్లబ్ పేరున ఎయిర్ టికెట్ వ్యాపారంలో ప్రవేశించిన బిఆర్ నాయుడు అంచలంచలుగా ఎదుగుతూ తర్వాత టీవీ5, హిందూ ధర్మం, నూజెన్ హెర్బల్స్ లాంటి సంస్థలను స్థాపించి తన వ్యాపారాన్ని విస్తరించారు.

**టీవీ5:**

విద్యార్థి దశ నుంచి రాజకీయాలు , సామాజిక అంశాల పట్ల ఆసక్తి ఉన్న వ్యక్తిగా ప్రజలకు నిష్పాక్షిక మీడియా అవసరాన్ని గుర్తించి టీవీ5 తెలుగు న్యూస్ ఛానల్ ని ప్రారంభించారు. 2007 గాంధీ జయంతి రోజున ప్రారంభమైన టీవీ5 తమ మూల సిద్ధాంతమైన కూడు,గూడు, గుడ్డ, విద్య, వైద్యం ఇలాంటి అంశాలపై పూర్తి నిబద్ధతతో పనిచేస్తోంది. ప్రభుత్వం ఏదైనా ప్రజా సమస్యలపై మొక్కవోని నిబద్ధతతో ప్రజల పక్షాన నిలిచింది. కొన్నిసార్లు ప్రభుత్వాలు తనపై, తన మీడియా సంస్థపై, ప్రత్యక్షంగా పరోక్షంగా కక్ష సాధింపులకు దిగినా బిఆర్ నాయుడు ఏమాత్రం వెరవకుండా ప్రజాస్వామ్య పరిరక్షకుడిగా ధైర్యంగా నిలబడ్డారు. వార్తా ప్రసారాలతో తెలుగు ప్రజలకు చేరువైన టీవీ5 తరువాత టీవీ5 కన్నడ, టీవీ5 యూఎస్ఏ, హిందూ ధర్మం లాంటి నూతన చానళ్లను స్థాపిస్తూ ప్రజలకు మరింత చేరువైంది.

**అమరావతి ఉద్యమానికి గొంతుక :**

తెలుగు రాష్ట్రాల ప్రగతిని, ప్రజాస్వామ్య విలువలను కాంక్షించే నాయుడు. కేవలం ఓ ఛానల్ యజమానిగా మాత్రమే ప్రజా సమస్యలను వినిపించేందుకు పరిమితం కాలేదు. విభజిత ఆంధ్రప్రదేశ్ కు ఓ ప్రపంచ స్థాయి నగరం రాజధాని ఉండాలనే విధానాన్ని బలంగా సమర్ధించారు. అమరావతి రాజధాని కలను గత ప్రభుత్వం తుంచేందుకు చేసిన ప్రయత్నాన్ని బీఆర్ నాయుడు నిర్భీతిగా వ్యతిరేకించారు. అమరావతి రాజధాని ఉద్యమాన్ని సమర్ధించినందుకు నాటి ప్రభుత్వం 70 ఏళ్ల వయసులో తనపై రాజద్రోహం కేసులు మోపినా మొక్కవోని ధైర్యంతో ప్రజల పక్షాల నిలిచారు. అనేక ప్రజావ్యతిరేక విధానాలను టీవీ 5 ద్వారా ఎండగట్టినందుకు బీఆర్ నాయుడు ఆర్థికంగా, వ్యక్తిగతంగా ఎన్నో ఇబ్బందులు పడాల్సివచ్చినా ఏనాడూ వెనకడుగు వేయలేదు.

**ధర్మం:**

స్వతహాగా వెంకటేశ్వర స్వామి భక్తుడైన శ్రీ బీఆర్ నాయుడు ముందు నుంచీ ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించే విధంగా హిందు ధర్మ ప్రచార నిమిత్తం "హిందూ ధర్మం" పేరుతో 2018 సం.లో ఓ ప్రత్యేక ఆధ్యాత్మిక ఛానల్ స్థాపించారు. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని పుణ్యక్షేత్రాల నుంచి జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలు, వివిధ క్షేత్రాల మహాత్మ్యాలు, దేశంలోని అందరు పీఠాధిపతుల ప్రబోధాలను హిందూ ధర్మం ప్రత్యేకంగా ప్రసారం చేస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి అన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలను హిందూ ధర్మం ద్వారా యావత్ తెలుగు ప్రజలకు చేరువచేసే ప్రయత్నం బీఆర్ నాయుడు చేస్తున్నారు.

**శివపార్వతుల కళ్యాణం:**

తెలుగు రాష్ట్రాల్లోని ప్రతీ హిందూ భక్తుడికీ అత్యంత ప్రీతపాత్రమైన శివవార్వతులు కళ్యాణం నిర్వహణ బీ ఆర్ నాయుడు కుటుంబానికి చాలా ప్రత్యేకమైనది. ప్రతీ సంవత్సరం కార్తీక మాసంలో టీవీ5– హిందూధర్మం ఛానళ్లు సంయుక్తంగా నిర్వహించే శివపార్వతులు కళ్యాణం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం చేయకుండా వ్యయ ప్రయాసలకు ఏమాత్రం వెరవకుండా సుప్రసిద్ధ కాశీ మహాక్షేత్రం మొదలు కర్ణాటకలోని దావణగెరె నుంచి తెలుగు రాష్ట్రాల్లో ని 12 ప్రధాన పట్టణాల్లో అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులకు పూర్తి ఉచితంగా పూజా, ప్రసాదాలు అందించడంతో పాటు వారిని పూర్తిగా ఆధ్యాత్మిక లోకంలో ఓలలాడిస్తూ హిందూధర్మ ప్రచారంలో తనవంతు పాత్రను ఈ కార్యక్రమం ద్వారా బీఆర్ నాయుడు పుష్కరకాలంగా చేస్తున్నారు.

**సామాజిక సేవ:**

కేవలం ఒక మీడియా అధిపతి గాను వ్యాపారవేత్తగాను మాత్రమే కాకుండా బిఆర్ నాయుడు సామాజిక సేవ రంగంలోనూ తనదైన పాత్ర పోషిస్తున్నారు. శ్రేయ ఫౌండేషన్ పేరుతో ఇరు తెలుగు రాష్ట్రాల్లోని అనేకమంది పేదలకు గ్రహణమొర్రి, కంటి ఆపరేషన్లు వంటి సేవలు ఉచితంగా అందించారు. కోవిడ్ సమయంలో ఇబ్బందులు పడిన వందలాదిమంది పేదలకు బిఆర్ నాయుడు తన సంస్థ ద్వారా భూరి విరాళాలు అందించారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు నూతన చైర్మన్గా బాధ్యతలు చేపట్టబోతున్న బి.ఆర్ నాయుడు వెంకటేశ్వర స్వామి సేవకు ఎప్పుడో అంకితమయ్యారు. చిత్తూరు జిల్లాలోనే పుట్టి పెరిగిన వ్యక్తిగా, చిన్నతనం నుంచి వెంకటేశ్వరుడి దైవ సన్నిధానంలో జరుగుతున్న కార్యకలాపాలను స్వయంగా తెలిసిన స్థానికుడిగా ఈ పదవి కి బిఆర్ నాయుడు అన్ని విధాలుగా అర్హులు. దేవస్థాన ధార్మిక కార్యకలాపాలు, ఆగమ శాస్త్రాల ప్రాధాన్యత, హిందూ ధర్మ పరిరక్షణ, భక్తుల మనోభావాలు స్థానికుల అవసరాలు అన్నీ తెలిసిన వ్యక్తిగా టిటిడి బోర్డు చైర్మన్గా తన లభించే ఈ పదవిని పూర్తి చిత్తశుద్ధితో నిర్వహిస్తానని బిఆర్ నాయుడు చెప్పారు. ముఖ్యంగా గడిచిన ప్రభుత్వ కాలంలో ఏడుకొండల వాడి సాక్షిగా జరిగిన అనేక తప్పుడు నిర్ణయాలను సరి చేయడం, దేవస్థాన అభివృద్ధి, వెంకటేశ్వర స్వామి దర్శన భాగ్యాన్ని సామాన్యుడికి సైతం సులువుగా అందించే మార్గం వేసిన తన ప్రాధాన్యత అని నాయుడు చెప్పారు. తన పదవీకాలంలో పూర్తి పారదర్శకత, ధార్మిక చిత్తశుద్ధితో వెంకటేశ్వర స్వామి సేవ చేసేందుకు కంకణబద్ధున్నై ఉన్నానని బిఆర్ నాయుడు తెలిపారు.

# బ్లూస్టార్ ఆపరేషన్‌కు బలైన ఇందిరా ప్రియదర్శిని



భారత దేశానికి మూడవ ప్రధాని, దేశపు మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధానమంత్రి, 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, 1980లో 4వ పర్యాయం ప్రధానమంత్రిగా పనిచేసిన శ్రీమతి ఇందిరాగాంధీ అక్టోబరు 31, 1984 న్యూ ఢిల్లీ లోని సఫ్దర్‌జంగ్ రోడ్డు లోని తన నివాసంలో 09:20 కు ఆమె తమ అంగరక్షకులయిన సత్వంత్‌సింగ్, బియాత్‌సింగ్ లచే హత్య గావింప బడ్డారు. ఈ హత్య అమృత్‌సర్ లోని స్వర్ణ దేవాలయంలో భారత సైన్యం జూన్ 1984 న జరిపిన ఆపరేషన్ బ్లూస్టార్ కు ప్రతీకారంగా జరిగింది. ఈ దారుణ సంఘటన పూర్వాపరాలు పాఠకులకు తెలిపే ప్రయత్నం ఇది. 1984 అక్టోబర్ 30 మధ్యాహ్నం ఇందిరా గాంధీ చేసిన చివరి ప్రసంగాన్ని ఎప్పటి లాగే ఆమె సమాచార సలహాదారు హెచ్‌వై శాందాప్రసాద్ తయారు చేశారు. ఆరోజు ఆమె ముందుంగా తయారు చేసుకున్న ప్రసంగ పాఠం కాకుండా సొంతంగా మాట్లాడారు. ఆమె మాట్లాడే తీరులోనూ మార్పు కనిపించింది. ఇదిర ప్రసంగం ఇలా సాగింది: "నేనీ రోజు ఇక్కడున్నాను. రేపు బహుశా ఇక్కడ ఉండక పోవచ్చు. నేను ఉంటానా, ఉండనా అన్న దానిపై నాకేమీ బాధ లేదు. నేను సుదీర్ఘ కాలమే జీవించాను. నేను ప్రజాసేవలో నా జీవితాన్ని గడిపినందుకు గర్వపడుతున్నా. నేను నా చివరి శ్వాస వరకూ సేవ చేస్తూనే ఉంటాను. నేను చనిపోతే నా ఒక్కో రక్తం బొట్టూ దేశాన్ని పటిష్టం చేయడానికి తోడ్పడుతుంది." ఆ రాత్రి ఢిల్లీకి చేరుకునే సరికి ఇందిర బాగా అలసి పోయారు. ఆ రోజు రాత్రి ఆమె చాలా తక్కువ సేపు నిద్రపోయారు. ముందు గదిలో పడుకున్న సోనియా ఉదయం 4 గంటల సమయంలో ఆస్థమా మందు వేసుకోవడం కోసం బాత్రూంకు వెళ్లినప్పుడు ఇందిర మెలకువతోనే ఉన్నారు. ఆమె కూడా తన వెనుకే బాత్రూం వరకూ వచ్చారనీ, మందు వెదకడంలో తనకు సహాయం చేశారనీ సోనియా గాంధీ తన పుస్తకం 'రాజీవ్'లో రాశారు. మళ్లీ ఇబ్బంది కలిగితే తనను పిలవమనీ, తాను మెలకువ తోనే ఉంటానని ఇందిర తనకు చెప్పారని సోనియా రాశారు. తక్కువ అల్పాహారం తీసుకుని, ఉదయం ఏడున్నరకల్లా ఇందిర తయారయ్యారు. ఆ రోజు ఆమె నల్లటి అంచున్న కాషాయ రంగు చీర కట్టుకున్నారు. మొదటి అపాయింట్‌మెంట్ పీటర్ ఉస్తీనోవ్‌తో. ఆయన ఇందిరా గాంధీపై ఒక డాక్యుమెంటరీ తీస్తున్నారు. ఒక రోజు ముందు జరిగిన ఒడిశా పర్యటనలో కూడా ఉస్తీనోవ్ ఆమెను చిత్రీకరించారు. మధ్యాహ్నం ఆమె బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి జేమ్స్ కాలెఘన్‌నూ, మిజోరం నాయకుడొకరినీ కలవాల్సి ఉంది. ఆ రాత్రి ఆమె బ్రిటన్ రాకుమారి యాన్‌కు విందు ఇవ్వాల్సి ఉంది. అల్పాహారం తర్వాత మేకప్ మ్యాన్ ఆమె ముఖంపై పౌడర్, బ్లషర్ అద్దుతుండగా డాక్టర్ కేపీ మాథుర్ అక్కడికి చేరుకున్నారు. ఆమెను చూడడానికి ఆయన రోజూ వచ్చే సమయం అదే. ఆమె డాక్టర్ మాథుర్‌ను లోపలికి పిలిచి అక్కడే మాట్లాడారు. తొమ్మిది గంటల 10 నిమిషాలకు ఆమె బయటికి వచ్చినప్పుడు ఎండ తీవ్రంగా ఉంది. ఆమెపై ఎండ పడకుండా ఉండేందుకు ఓ సైనికుడు నారాయణ్ సింగ్ నల్లరంగులో ఉన్న గొడుగును పట్టుకొని ఆమె పక్కన నడుస్తున్నారు. ఆమెకు కాస్త వెనకాల ఆర్కే ధావన్, ఇందిరా గాంధీ వ్యక్తిగత సహాయకులు నాథు రామ్ ఇంకొంచం వెనుక ఉన్నారు. అందరి కన్నా వెనుక ఆమె ప్రైవేట్ సెక్యూరిటీ ఆఫీసర్ సబ్ ఇన్స్పెక్టర్ రామేశ్వర్ దయాళ్ ఉన్నారు. ఇందిర అక్బర్ రోడ్ వైపు నుంచి వికెట్ గేట్ వైపు వెళుతున్నప్పుడు ఆమె ధావన్‌తో మాట్లాడు తున్నారు. ఆరోజున కార్యక్రమాల గురించి ధావన్ ఆమెకు వివరిస్తున్నారు. ఇంతలో అక్కడ డ్యూటీలో ఉన్న ఓ సెక్యూరిటీ గార్డు బియాంత్ సింగ్ రివాల్వర్ తీసి ఇందిరా గాంధీపై కాల్పులు జరిపాడు. బుల్లెట్ ఆమె కడుపులో దిగింది. పాయింట్ బ్లాంక్ రేంజిలో మరో రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. దీంతో ఆమె భుజం, గుండె, వీపుపై తీవ్ర గాయాలయ్యాయి. అక్కడి నుంచి ఐదడుగుల దూరంలో సత్వంత్ సింగ్ తన థామ్సన్ ఆటో కార్బైన్ గన్ పట్టుకొని అక్కడే నిలబడి, ఇందిరా గాంధీ కింద పడుతున్నప్పుడు దిగ్భ్రాంతి చెంది కదలలేక పోయాడు. బియాంత్ సింగ్ అతనిని కాల్పులు జరపమని గట్టిగా అరిచాడు. సత్వంత్ సింగ్ వెంటనే తన థామ్సన్ ఆటో కార్బైన్‌లో ఉన్న మొత్తం 25 బుల్లెట్లను ఆమె శరీరంలోకి దించాడు. అప్పుడు అందరికన్నా వెనకాల నడుస్తూ వచ్చిన రామేశ్వర్ దయాళ్ ముందుకు పరిగెత్తే సమయాన పెట్టాడు. కానీ ఆయన ఇందిరా గాంధీ దగ్గరకు చేరుకోక ముందే తొడ, కాళ్లపై సత్వంత్ జరిపిన కాల్పులతో కిందపడి పోయాడు. అప్పుడే బియాంత్ సింగ్, సత్వంత్ సింగ్ తమ ఆయుధాలను కింద పడేసి "మేమేం చేయాలను కున్నామో చేసేశాం. ఇప్పుడు మీరు ఏం చేయాలను కుంటున్నారో చేసుకోండి." అన్నారు. దగ్గరలో ఉన్న ఓ రూమ్ నుంచి ఐటిబీపీ దళాలు పరిగెత్తుకొచ్చి సత్వంత్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నాయి. ఎప్పుడూ అక్కడ ఓ అంబులెన్స్ ఉండేది. కానీ, ఆ రోజు డ్రైవర్ ఎందుకో రాలేదు. అప్పుడే ఇందిరా గాంధీ రాజకీయ సలహాదారు మఖన్ లాల్ ఫోతేదార్ కారు తీయండని అరిచాడు.ఇందిరమ్మను ఆర్కే ధావన్, భద్రతా అధికారి దినేష్ ఇద్దరూ అక్కడి నుంచి లేపి తెల్లటి అంబాసిడర్ కారు వెనుక సీటులో పడుకో బెట్టారు. ముందు సీట్లో ధావన్, ఫోతేదార్, డ్రైవర్ ముగ్గురూ కూర్చున్నారు. సోనియా గాంధీ అరుస్తూ పరిగెత్తుకుని వచ్చారు. రక్తసిక్తమైన ఇందిర తలను సోనియా గాంధీ తన ఒడిలో పెట్టుకున్నారు. కారును వేగంగా ఎయిమ్స్ వైపు కు తీసుకెళ్లారు. సోనియా గాంధీ గౌన్ ఇందిరా గాంధీ రక్తంతో తడిసి పోయింది. కారు తొమ్మిది గంటల 32 నిమిషాలకు ఎయిమ్స్‌కు చేరింది. ఎమర్జెన్సీ వార్డు గేటు తెరిచి ఇందిరా గాంధీని కారు నుంచి కిందకి దింపేందుకే మూడు నిమిషాల సమయం పట్టింది. అప్పుడు అక్కడ ఒక్క స్ట్రెచర్ కూడా అందుబాటులో లేదు. ఎలాగోలా ఒక స్ట్రెచర్‌ను ఏర్పాటు చేశారు. ఇందిరా గాంధీని కారు నుంచి బయటకు తీసుకు వస్తున్నపుడు అక్కడున్న డాక్టర్లు కంగారు పడుతూ, వెంటనే ఎయిమ్స్ సీనియర్ కార్డియాలజిస్టుకు ఫోన్ చేసి సమాచారం అందించారు. కొద్ది నిమిషాల్లోనే డాక్టర్ గులేరియా, డాక్టర్ ఎంఎం కపూర్, డాక్టర్ ఎస్ బలరాం అక్కడ ప్రత్యక్షమయ్యారు. ఎలక్ట్రో కార్డియోగ్రామ్‌లో ఇందిరా గాంధీ గుండె ఎక్కడో పని చేస్తున్నట్లుగా చూపిస్తోంది కానీ పల్స్ రేట్ మాత్రం చూపించడం లేదు. ఒక డాక్టరు ఆమె ఊపిరి తిత్తులకు ఆక్సిజన్ చేరాలని, ఆమె మెదడు పని చేయాలని ఆమె నోటి ద్వారా శ్వాస నాళంలోకి ఒక ట్యూబు వేశాడు. ఇందిరా గాంధీ శరీరంలోకి 80 బాటిళ్ల రక్తాన్ని ఎక్కించారు. "ఆమెను చూసిన వెంటనే ఆమె ఇక లేరని అనుకున్నాను. దాన్ని నిర్ధారించేందుకు ఈసీజీ స్కానింగ్ చేశాం. అప్పుడే అక్కడున్న ఆరోగ్యశాఖ మంత్రి శంకరానంద్‌ను ఇప్పుడేం చేద్దాం అని అడిగా. ఆమె మరణించారని ప్రకటించాలా? అని అడిగితే ఆయన వద్దన్నారు. ఆ తర్వాత ఆమెను ఆపరేషన్ థియేటర్‌లో తీసుకెళ్లాం" అని డాక్టర్ గులేరియా పేర్కొన్నారు. డాక్టర్లు ఆమె శరీరాన్ని హార్ట్ అండ్ లంగ్ మెషీన్‌పై పెట్టారు. ఈ మెషీన్ వల్లే ఆమె రక్త ఉష్ణోగ్రత 37 డిగ్రీల నుండి 31 డిగ్రీలకు పడిపోయింది.ఆమె చనిపోయారని తెలిసినా ఎయిమ్స్ ఎనిమిదో అంతస్తుపై ఉన్న ఆపరేషన్ థియేటర్‌లో ఆమెను తీసుకెళ్లారు. కాల్పులతో ఆమె కాలేయంలో కుడి భాగం ఛిద్రమైందని నిర్ధారించారు. ఆమె పెద్ద ప్రేగులో దాదాపు 12 రంధ్రాలయ్యాయి. చిన్న ప్రేగు కూడా దాదాపు దెబ్బతింది. ఓ ఊపిరితిత్తి లోకి బుల్లెట్ దూసుకెళ్లింది. బుల్లెట్లతో ఆమె వెన్నెముక కూడా దెబ్బతింది. కేవలం ఆమె గుండె మాత్రమే సురక్షితంగా ఉంది. ఇందిర మరణించారని కాల్పులు జరిపిన నాలుగు గంటల తర్వాత ప్రకటించారు. దాదాపు రెండు గంటల 23 నిమిషాలకు ఇందిరా గాంధీ ఇక లేరని ప్రకటించారు.ఇందిరా గాంధీపై ఇలాంటి దాడి జరగొచ్చనే విషయంపై ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ముందే ఆందోళన వ్యక్తం చేశాయని ఇందిరా గాంధీ జీవిత చరిత్ర రాసిన ఇందర్ మల్హోత్రా పేర్కొన్నారు. సిక్కు భద్రతా సిబ్బందిని మొత్తం ఆమె ఇంటి నుంచి తీసేయాలని ఇంటిలిజెన్స్ ఏజెన్సీలు సిఫారసు కూడా చేశాయి. కానీ దీనికి సంబంధించిన ఫైలు ఇందిరా గాంధీ వద్దకు వెళ్ళినప్పుడు ఆమె ఆగ్రహించి "ఆరింట్ వి సెక్యులర్ ? (మేము లౌకిక నాయకులం కామా?) అని ప్రశ్నించారు. ఆ తర్వాత ఒకేసారి ఇద్దరు సిక్కు భద్రతా సిబ్బందిని ఆమె వద్ద డ్యూటీలో ఉంచ కూడదని నిర్ణయించారు. సందర్భం కలిసొచ్చి బియాంత్, సత్వంత్ ఇద్దరూ ఒకేచోట ఉండి ఆపరేషన్ బ్లూ స్టార్ కి ఇందిరా గాంధీపై ప్రతీకారం తీర్చుకున్నారు.

# అమ్ముదామంటే అడవి కొందామంటే కొరవి



**వి.కోట, అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** అమ్ముదామంటే అడవి కొనదామంటే కొరవి అన్న చందంగా తయారైంది..పూల రైతుల బ్రతుకు..దీపావళి పండుగకు పూల ధరలు ఆశాజనకంగా ఉంటాయని రైతులు వి.కోట మండలంలో అధికంగా పూల సాగు చేపట్టారు.రెండు రోజుల క్రితం కిలో బంతిపూలు 40,చామంతి పూలు 100 రూపాయల వరకు ధర పలికాయి.పండుగ సీజన్ కావడంతో ధరలు పెరుగుతాయని పూల రైతులు ఆశపడ్డారు.పండుగ ముందు రోజు పూల కోతలు చేపడితే అధిక ధర పలుకుతుందని ఆశపడ్డారు.పూల కోత కోశారు.మార్కెట్ కు తరలించారు.వారి ఆశలు అడియాశలు అయ్యాయి.బంతిపూలు కిలో పది రూపాయల నుంచి 30 రూపాయల లోపే దరపలికాయి.40 కిలోల చామంతి పూల బస్తా 150 నుండి 300 రూపాయల వరకు పలికింది.కనీసం కూలీల కూత ఖర్చు రాలేదు.రవాణా ఖర్చుల సైతం చేతి నుంచి ఇచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని పూల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి ఏటా పండగలో మంచి ధరలు పలుకుతాయన్న ఆశతో పూల సాగు చేపట్టారు.అయితే ఇందుకు విరుద్ధంగా పూలదరులు భారీగా పతనమవడం రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. చేసేదేమీ లేక మార్కెట్లో కుప్ప పోసి వెనుదుర్గాల్సిన దుస్థితి దాపరించిందని రైతులు వాపోతున్నారు.పెట్టిన పెట్టుబడుల దక్కక అప్పులు పాలు అవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. మార్కెట్ నుండి పూల రైతులు ఉసురుమంటూ వెను తిరుగుతున్నారు..మరోవైపు రైతుల వద్ద అతి తక్కువకే కొనుగోలు చేసిన వ్యాపారులు బహిరంగ మార్కెట్లో కిలో 100 నుండి 150 రూపాయలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.రైతు తప్ప దళారులు,వ్యాపారులు లాభపడుతున్నారు.ప్రజలు పూల ధరలకు

### నిన్న మిల మిల-నేడు విలవిల
### భారీగా పతనమైన పూల ధరలు
### పూల రైతుల ఆశలుఆవిరి
### బహిరంగ మార్కెట్లో కిలో 100 రూపాయలు
### పూల ధరలతో బెంబేలెత్తుతున్న ప్రజలు
### ఉసూరుమంటూ వెనుదిరిగిన పూల రైతులు





బెంబేలెత్తుతున్నారు.తప్పనిసరి పరిస్థితుల్లో అధిక మొత్తం చెల్లించి పూలు కొనుగోలు చేస్తున్నామని ప్రజలు వాపోతున్నారు.రైతుల వద్ద బస్తా 150 కొనుగోలు చేసి కిలో వంద రూపాయలకు విక్రయిస్తూ దళారులు జేబులు నింపుకుంటున్నారు.పూల రైతులకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన ఉద్యాన, మార్కెటింగ్ శాఖలు పట్టించుకోలేదు.పూల దిగుబడి అంచనాలను మార్కెటింగ్ శాఖ కాందించాల్సిన ఉద్యాన శాఖ అధికారి దానిపై ఉసెత్తలేదు.దీంతో వ్యాపారులు,దళారులు బాగుపడుతున్నారు.రైతులు అప్పులు పాలవుతున్నారు. పూల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. జిల్లా అధికారుల స్పందించి ధ్యాన పంట గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## అందరం కలిసి మండల అభివృద్ధికి పాటుపడదాం : జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు



**చౌడేపల్లి, అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసి మండల అభివృద్ధికి పాటుపడదామని జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు, ఎంపీపీ గాజుల రామ్మూర్తి, వైస్ ఎంపీపీలు నరసింహులు, యాదవ్ సుధాకర్ రెడ్డి, లు అన్నారు. బుధవారం స్థానిక పరిపాలన భవనంలో గాజుల రామ్మూర్తి, అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సం దర్భంగా వారు ప్రసంగిస్తూ ప్రభుత్వాలు మారినప్పటికీ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు న్యాయం చేయాలన్నారు. అభివృద్ధికి తాము అడ్డురామని అందరం కలిసి మండల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడదామని వారు అన్నారు. సర్వసభ్య సమావేశానికి పలువురు అధికారులు రాకపోవడంతో వారికి మెమోలు ఇస్తామని ఎంపీడీవో లీలా మాధవి అన్నారు. అటవీ శాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్ శాఖ, అధికారులు రానందున వారికి మెమోలు అందిస్తామని ఆమె అన్నారు. అనంతరం ఆయా శాఖ అధికారులు వారి పనితీరును సభలో వివరించారు. ఎంపీడీవో లీలా మాధవి, తహసిల్దార్ హనుమంతు నాయక్, పి ఆర్ ఏ ఈ జగన్మోహన్, సర్పంచుల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండలంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటీసీ సభ్యులు, సచివాలయ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్రీడాభివృద్ధికి కృషి చేస్తా : గువ్వల రమేష్ రెడ్డి



**చౌడేపల్లి, అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** రాష్ట్రస్థాయిలో అండర్ 17 ఎస్జీఎఫ్ బాలబాలికల కబడ్డీ పోటీలను రాయచోటిలో నిర్వహించిన విషయం విధితమే ఇందులో చిత్తూరు జిల్లా బాలికల జట్టు విజయం సాధించినది. ఈ కార్యక్రమం పురస్కరించుకొని మండల టిడిపి అధ్యక్షులు రమేష్ రెడ్డి, క్రీడాకారులందరికీ విందును ఏర్పాటు చేయడమే కాకుండా ప్రభుత్వం ద్వారా వచ్చిన 25వేల రూపాయలతో పాటు తన సొంత నిధులు రూ 10వేలు క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతిగా ప్రధానం చేశారు. వీరి విజయానికి ప్రధాన కారణం రమేశ్ రెడ్డి, సహకారం వల్లనే ఇదంతా సాధ్యమైనదని చౌడేపల్లి ఉన్నత పాఠశాలలో క్యాంప్ నిర్వహించడానికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని, ప్రధానోపాధ్యాయులు నాగరాజ రెడ్డి కొనియాడారు. రమేష్ రెడ్డి ప్రసంగిస్తూ క్రీడాకారుల క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషదాయకమని క్రీడాకారులను అభినందించారు. పిఈటి రాజేంద్ర ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, అర్జున్, మని సింగ్, ప్రభాకర్, ఉపాధ్యాయులు మురళి, ఈశ్వర్, సుధాకర్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ చెట్టులో స్థానం సంపాదించడం ఆనందదాయకం : కేసి నవీన్ బాబు




**చౌడేపల్లి, అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** ప్రముఖ పారిశ్రామికవేత్త క్రీడాకారుల క్యాంపు నిర్వహించడానికి సహకరించిన దాత కేసి నవీన్ బాబు, మోనికా, బాలికల జట్టును అభినందించారు. జాతీయస్థాయికి ఎంపిక కావడం చాలా ఆనందదాయకమని జాతీయస్థాయిలో బాగా రాణించాలని ఆకాంక్షించారు. వీరికి కావలసిన స్పోర్ట్స్ మెటీరియల్ను అందజేస్తామని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు నాగరాజు రెడ్డి, దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఈటి రాజేంద్ర, మురళి, ఈశ్వర్, సుధాకర్ పాల్గొన్నారు.

### ఎక్సైజ్ నిబంధనలను అతిక్రమిస్తే
## కఠిన చర్యలు తప్పవు
### ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ ఇన్స్పెక్టర్ కరీమా బేగం



**గూడూరు అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** ఎక్సైజ్ నిబంధనలను అతి క్రమిస్తే కఠిన చర్యలు చేపడతామని ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ ఇన్స్పెక్టర్ కరీమా బేగం పేర్కొన్నారు. బుధవారం గూడూరు పట్టణంలోని ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ చిత్తూరు , అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు గూడూరు మున్సిపాలిటీ , చిల్లకూరు మండలం లోని 18 నూతన మద్యం షాపుల నిర్వహణకు సంభంధించి లైసెన్స్ దారులతో గూడూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కరిమా బేగం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్సైజ్ నిబంధలను అనుసరించి షాపుల సమయ పాలన గురించి ధరల గురించి బెల్ట్ షాపుల గురించి లైసెన్స్ దారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.ఎక్సైజ్ నిబంధలను అతిక్రమించినచో కఠినమైన చర్యలు తీసుకోబడుతాయని పేర్కొన్నారు.

## త్రాగునీటి మోటరుకు మరమ్మతులు.



**ఏర్పేడు, అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం లోని యం డి పుత్తూరు గ్రామంలో త్రాగునీటి మోటరు మరమ్మత్తులకు గురైంది.దీపావళి పండుగకు నీళ్ళకు ఇబ్బందులు ఏర్పడతుందని గ్రామస్తులు సర్పంచ్ మోహనప్రియకు తెలియజేసిన వెంటనే వాటర్ వర్క్ మెకానిక్‌ను పిలిపించి మోటరుకు మరమ్మత్తులు చేయించారు. దీంతో గ్రామస్తులు సర్పంచ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## చలపతి సేవలు అమూల్యమైనవి
### రామచంద్రనాయుడు




**వి.కోట అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** వి.కోట మండలం లింగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఎం చలపతి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయ జీవితంలో విద్యార్థులకు చేసిన సేవలను, బోధనా నైపుణ్యాలను, సాధించిన విజయాలను గురించి చక్కగా వివరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఏ ఎం సి ఛైర్మన్ రామచంద్రనాయుడు ,మాజీ ఎంపిటిసి భక్తవత్సలం, స్విమ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ సతీష్ పాల్గొన్నారు. జిల్లా తెలుగు భాషా సంఘం అధ్యక్షుడు నాగరాజు, వికోట మండల విద్యాధికారి చంద్రశేఖర్, మురుగేష్, పూతలపట్టు మండల విద్యాధికారి, డిసిసిబి ఛైర్మన్ పరశురాం నాయుడు, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం కార్యదర్శి రవీంద్రనాథ్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పి.కోటకొండలో పొలం పిలుస్తుంది



**దేవనకొండ అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** దేవనకొండ మండల పరిధిలోని కోటకొండ గ్రామం నందు మండల వ్యవసాయ అధికారి CH.సురేష్‌బాబు అధ్యక్షతన "పొలం పిలుస్తుంది " కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మిరప పంట నందు పసుపు,నిలం,తెలుపు జిగురు అట్టలు అతికించాలని దీని ద్వారా తెల్ల దోమ ,పచ్చ దోమ , వైరస్ తెగుళ్లను సగా భాగం తగ్గించుకోవచ్చు ,అలాగే లింగకర్శక బట్టలు పెట్టుకోవాలని వీటి ద్వారా పురుగు ఉద్రితిని తగ్గించుకోవచ్చు అని దీని ద్వారా పంట పెట్టుబడి తగ్గి అధిక దిగుబడి సాధించ గలరని రైతులకు సూచించారు. అలాగే బ్యాంకు నందు ఋణం తీసుకోలేని రైతులు రబీ లో వేసుకున్న పంటలకు బ్యాంకు నందు నగదు జమ చేసుకొని డీ డీ ని రైతు సేవా కేంద్రం కు వెళ్లి V. A.O కు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం కు AEOలు అబ్దుల్ సలాం,మల్లికార్జున,VAA భీమన్న, VHA లింగేశ్వరయ్య P.కోటకొండ గ్రామ రైతులు చిట్యాల రామంజిని, ఏర్రబాటి,కౌలుట్ల, రంగన్న,రంగస్వామి,రమేష్,మధు,రాజు,హరి తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని
## సద్వినియోగం చేసుకోండి.
### గూడూరు తహశీల్దార్ చంద్రశేఖర్



**గూడూరు, అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా దీపావళి నుండి మూడు ఉచిత సిలిండర్లు పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు గ్యాస్ ను బుక్ చేసుకోవాలని గూడూరు మండల తాసిల్దార్ చంద్రశేఖర్ కోరారు .గూడూరు పట్టణంలోని మండల తాసిల్దార్ కార్యా లయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో చంద్రశేఖర్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రభుత్వం మూడు ఉచిత సిలిండర్లా పథకాన్ని ప్రారంభించిందని , గ్యాస్ బుకింగ్ ప్రారంభమైందని తెల్ల రేషన్ కార్డు కలిగిన వారందరూ అర్హులని పేర్కొన్నారు. మార్చి 31వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకోవచ్చని అలాగే ముందుగా మీరు నగదు చెల్లించి గ్యాస్ సిలిండర్ తీసుకోవాలని 48 గంటల్లో నగదు తిరిగి వారి అకౌంట్లో జమ అవుతాయని తెలిపారు .

## టీడీపీ సభ్యత్వంతో కుటుంబానికి భరోసా
### గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్



**గూడూరు అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** టీడీపీ సభ్యత్వంతో కార్యకర్త కుటుంబానికి భరోసా అని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ , చిల్లకూరు మండలాల టిడిపి నాయకులు బూత్ కన్వీనర్లు క్లస్టర్ ఇంచార్జ్‌తో ఎమ్మెల్యే సునీల్ కుమార్ పార్టీ సభ్యత్వాలపై సమావేశం నిర్వహించారు .సభ్యత్వాలకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ టిడిపి పార్టీ సభ్యత్వాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమయ్యాయని నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ లు బూత్ కన్వీనర్లు ఎక్కువ సంఖ్యలో పార్టీ సభ్యత్వాలు చేయించాలని సూచించారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మృతి చెందితే 5 లక్షల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరుగుతుందని నాయకులందరూ సమిష్టిగా ఎక్కువ సంఖ్యలో సభ్యత్వాలు చేయించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు శీలం కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి,పులిమి శ్రీనివాసులు,వెంకటేశ్వర రెడ్డి,బిల్లు చెంచురామయ్య ,ఇజ్రాయిల్ ,రహీం ,సోమిశెట్టి చెంచురామయ్య మట్టం శ్రావణి ,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు .

## రక్తదానం సామాజిక బాధ్యత
### గూడూరు డీఎస్పీ రమణ కుమార్



**గూడూరు అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** రక్తదానం చేయడం వల్ల ప్రమాదాల్లో గాయపడిన వారి కీ రక్తదాన శిబిరాల ద్వారా సేకరించిన రక్తం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు అని గూడూరు డిఎస్పి రమణ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణ సమీపంలోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో పోలీసు అమరవీరుల దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పోలీసులు, యువతీ యువకులు , రక్తదానం చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్పి రమణ కుమార్ రక్తదాతలను అభినందించారు . ఈ సందర్భంగా గూడూరు డిఎస్పి రమణ కుమార్ మాట్లాడుతూ అనేక రోడ్డు ప్రమాదాలు ప్రసవ సమయంలో రక్తం లేక ఎంతోమంది చనిపోతున్నారు అని రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలు నిలపవచ్చని తెలిపారు. విద్యార్థులు వారి కళ్ళ ఎదుట జరుగుతున్న నేరాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.ఐలు కిషోర్ బాబు, శేఖర్‌బాబు, శ్రీనివాస్, ఎస్.ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగా సమస్యలు పరిష్కరించాలి
### ఎస్.ఎఫ్.ఐ డిమాండ్



**గూడూరు అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని నిరసన చేసి సబ్ కలెక్టర్‌కి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఎస్. ఎఫ్. ఐ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు 3480 కోట్ల రూపాయలు చెల్లించకపోవడం కూటమి ప్రభుత్వం వచ్చి 4 నెలలు కావస్తున్న ఫీజు బకాయిలు విడుదల చేయక విద్యార్థులు అనేక అవస్థలుపడుతున్నారని వారు అన్నారు.ఇటీవల గూడూరు పట్టణం నుంచి ఓ ప్రైవేట్ నర్సింగ్ కళాశాల విద్యార్థినీలు ను ఫీజు కడితేనే తరగతులు కు అనుమతి ఇస్తాము అని విద్యార్థులు ను తరగతులు బహిష్కరణ చేసిన విషయం పై ఆ విద్యార్థులు కలెక్టర్ ద్రుష్టి కి తీసుకొచ్చిన విషయం తెలిసిందే అన్నారు. అదే విదంగా టీడీపీ ప్రభుత్వం సమయంలో లో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసింది. వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేస్తే తిరిగి కూటమి ప్రభుత్వం రాగానే ఈ పథకం ను అమలు చేస్తామని నేటి విద్యా శాఖ మంత్రి హామీ ఇచ్చారని 4 నెలలు కావస్తున్న ఈ పథకం గురించి చర్చ లేకుండా ఉందని తక్షణమే మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ తెలిపారు. సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని సొంత భవనాలు నిర్మించాలని మెస్స్ చార్జీలు నెలకు మూడు రూపాయలు పెంచి ఇవ్వాలని తెలిపారు. గూడూరు ప్రభుత్వం డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరించి విద్యార్థుల చేరే విదంగా చేయాలనీ జీవో నెంబర్ 77ను రద్దు చేసి పీజీ విద్యార్థులు అందరికీ ఫీజు రియాంబర్స్ మెంట్ ఇవ్వాలని పేర్కొన్నారు. యూనివర్సిటీలలో ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలనీ డిమాండ్స్ తో అన్ని మండల కార్యాలయల దగ్గర రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్నం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఎఫ్. ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి గూడూరు ఎస్.ఎఫ్. ఐ భాద్యులు శ్రీనివాసులు నాయకులు మహేష్ సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

### వ్యాస రచన పోటీల్లో రాణించిన
## సెయింట్ మేరీ పాఠశాల విద్యార్థిని



**బంగారుపాళ్యం, అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ ఆదేశాలతో బంగారు పాళ్యం మండల అప్గ్రేడ్ పొలిస్టేషన్ సిఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ గురించి ఈనెల 24వ తేదీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అందరికి వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సెయింట్ మేరీ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో 10వ తరగతి చదువుచున్న విద్యార్థిని జి.మెహ జబీన్ మండల స్థాయిలో మొదటి బహుమతి జిల్లా స్థాయిలో రెండో బహుమతి గెలుచుకున్నదని సిఐ శ్రీనివాసులు తెలియజేసారు. విద్యార్థిని జిల్లా ఎస్పీ అభినందించారు.అలాగే ఎంఇఓలు నాగేశ్వరరావు,రమేష్ బాబు,ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ అన్సిల్లా,కరస్పాండెంట్,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలి

**సోమల అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** పాఠశాలల్లో చదివే విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించి సరియైన సమయానికి పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఇరికిపెంట పంచాయతీ వడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం కోరారు. మెంటల్ హెల్త్ అవేర్నెస్ డే సందర్భంగా సోమల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది బుధవారం పాఠశాల విద్యార్థులకు యోగ మెడిటేషన్ మొబైల్ చూడడం వల్ల కలిగే నష్టాలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాల గురించి పూర్తిస్థాయిలో వివరించి వారి చేత యోగ మెడిటేషన్ ఎలా చేయాలో నేర్పించారు. ముఖ్యంగా



విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలంటే చదువు ఆటలతో పాటు వ్యాయామం కూడా ఎంతో అవసరమని ఎమ్ ఎల్ హెచ్ పి శాంభవి, రోజా అన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం గీత, ఆశా కార్యకర్తలు



గుణవతి, శోభ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేయాలి : యస్.ఎఫ్.ఐ






**దేవనకొండ అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని అదేవిధంగా విద్యారం గంలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయా లని జూనియర్ కాలేజ్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది అనం తరం డిప్యూటీ తాసిల్దార్ సుదర్శన్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సంద ర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా మండల కార్యదర్శి రవితేజ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యారంగంలో ఉన్న సంస్థలన్నీ పరిష్కరిస్తామని యువగళంలో పాదయాత్రలో ప్రస్తుత మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని కానీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్న విద్యారంగంలో ఉన్న సమస్యలు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని ప్రధానంగా దేవనకొండ మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని, హాస్టల్ ను పునరుద్ధరించాలని, ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి 15వేల రూపాయలు ఇవ్వాలని, దేవనకొండ మండల కేంద్రంలో సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేసి విద్యార్థుల చదువులకు దోహదపడాలని, సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు నెలకు 3000 మెస్ ఛార్జీలు పెంచి హాస్టల్స్ లో మౌలికవస్తులు కల్పించి పెండింగ్ లో ఉన్న విద్య దీవెన వసతి దీవెన బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఉన్నత విద్య ను దూరం చేసే జీవో నెంబర్ 77ను వెంటనే రద్దుచేసి ఫీజి చదివే విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్మెంట్ వర్తింపచేయాలని డిగ్రీలో మేజర్ మైనర్ విధానాన్ని రద్దుచేసి మూడేళ్ల డిగ్రీ విధానాన్ని అమలు చేయాలని ఖాళీగా ఉన్న లెక్చరర్ టీచర్ పోస్టులను భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

సమస్యలు పరిష్కారం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో భాస్కర్ ప్రకాష్ జయ సూర్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చీకటిని పారద్రోలుతూ వెలుగును నింపే పండుగ దీపావళి

### టిడిపి సీనియర్ నేత మంచూరు సూర్యనారాయణ రెడ్డి



**బద్వేలు అక్టోబర్ 30 (ఆంధ్రపత్రిక):** చీకటిని పారద్రోలుతో వెలుగులు తెచ్చే పండుగ దీపావళిఅని బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ అన్నారు. భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా విజయానికి ప్రతికగా ప్రజలందరూ సమైక్యంగా ఈనెల 31న గురువారం జరుపుకొనే దీపావళి పండుగ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ సూర్యనారాయణ రెడ్డి ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. కాకర వత్తులు, చిచ్చుబుడ్ల వెలుగులతో నియోజకవర్గంలోని ప్రతి ఇంట శు భాలు కలగాలని వారు ఆకాంక్షించారు. భారత పురాణాల ప్రకారం లోక కంటకుడైన నరకాసుడనే రాక్షసుని సంహరించిన ఆనందంతో దుష్టశక్తులపై దైవ శక్తి సాధించిన విజయానికి ప్రత్యేకగా చెడును త్యజించి మంచిని పెంచాలనే ఉద్దేశంతో ఇంటింటా దివ్య వెలుగుల దీపాలను వెలిగేస్తూ ఆనందోత్సాహాల మధ్య ప్రజలందరూ ఈ దీపావళి పండుగ జరుపుకుంటున్నారన్నారు. టపాసులు కాల్చే సమయంలో పిల్లలు, పెద్దలు అందరూ జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సాహాలతో దీపావళి పండుగను జరుపుకోవాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

# విదేశీ పరిశోధనలకు శాస్త్రవేత్త ఆచార్య శంకర్

### ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



**కడప అక్టోబర్ 30 (ఆంధ్ర పత్రిక):** దక్షిణ కొరియా ఫౌండేషన్ 2024 సంవత్స రానికి అత్యుత్తమ విదేశీ పరిశోధ నలకు ఇచ్చే బ్రెయిన్ ఫూల్ ఫెలోషిప్ యోగి వేమన విశ్వవిద్యాలయంమెటీరియల్ సైన్స్ నానో టెక్నాలజీ ఆచార్యులు ఎం వి శంకరకు లభించడం దేశం గర్వించ దగ్గ విషయమని విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. బుధవారం ఆచార్య శంకర్ దక్షిణ కొరియా వెళుతున్న సందర్భంగా వేమన నగర్ లో ఉన్న ఆయన స్వగృహంలో విదేశీయాన వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.తొలుత ఆచార్య శంకర్ కు పుష్పగుచ్ఛం అందజేసి, సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ దక్షిణ కొరియాలో ప్రపంచ ర్యాంకింగ్ సంస్థ కొంకుక్ విశ్వవిద్యాలయంలో పనిచేయ డానికి ఆయనకు ఆహ్వానం అందిందని,అక్కడ శంకర్ ఒక సంవత్సరం పరిశోధన చేయవలసి ఉంటుందని అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి కె. ఎస్.వి.కృష్ణారావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్నికైన 81 మంది శాస్త్రవేత్తల్లో శంకర్ ఒకరిని, ఆయన పరిశోధనలను వివిధ శాస్త్రీయ సంస్థలు గుర్తించి గ్రాండ్స్ మంజూరు చేశాయని, గతంలో యూకేలో ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ పురస్కారం అందుకున్నారని, గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి,కాలుష్య కారకాల క్షీణత, స్థిరమైన వాతావరణ పరిశోధనల్లో ఆయనకు ప్రత్యేకమైన గుర్తింపు ఉందన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం సహాయ కుల సచివులు పి శివారెడ్డి మాట్లాడు తూ విశ్వవిద్యాలయంలో ఏ అద నపు బాధ్యతను అప్పచెప్పినా ఆయన సమర్థ వంతంగా నిర్వ హిస్తార న్నారు. రమేష్ మాట్లా డుతూ నా ఆత్మీయ మిత్రు డు ఇంత గొప్ప శాస్త్రవేత్తగా కీర్తి తెచ్చుకోవడం అభినంద నీయ మన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి : ఏఐఎస్ఎఫ్

**కర్నూలు అక్టోబర్ 30(ఆంధ్రపత్రిక):** కోసిగి మండలంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి యస్.ఈరేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.కానీ ఎంతోమంది పేద విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ విద్యదీవెన వసతి దీవెన పై ఆధారపడి చదువుకుంటున్నారు.మరి ఫీజులు పెండింగ్ లో ఉండడం వల్ల కళాశాల యాజమాన్యానికి ఫీజులు కట్టలేక చాలా ఇబంధులకు గురవ్వుతున్నారు.అలాగే డిగ్రీ బీఈడీ పీజీ చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులు కళాశాలలో సర్టిఫికెట్లు తీసుకోవాలంటే పెండింగ్ లో ఉన్న ఫీజు కట్టి సర్టిఫికెట్స్ తీసుకొని వెళ్ళండి అని కళాశాల యాజమాన్యం విద్యార్థులను ఇబ్బందులు గురి చేస్తున్నారని కాబట్టి కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మరి రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుంటే ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల అందర్నీ ఏకం చేసుకుని ముందుండి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.అవసరమైతే కలెక్టర్ కార్యాలయాలను ముట్టడించేందుకు సిద్ధమవుతామని రాష్ట్ర ప్రభుత్వాని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి అంజి పురుషోత్తం జానీ ఏసురాజు అశోక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోట అక్టోబర్ 30 (ఆంధ్రపత్రిక):** ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ గత ఎన్నో ఏళ్లుగా రాయచోటి ప్రాంతంలో సమస్యలు పరిష్కారానికి నోచుకోక ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారని నేడు ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు.రాయచోటి నియోజకవర్గంలో నీటి సమస్య అధికంగా ఉందని నీటి సమస్య పరిష్కారానికి గ్రామాలలో బోర్లు వేసి మోటార్ల గురించి ప్రజలకు నీరు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ద్వారా నీరు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ మంత్రి ఆదేశాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మౌర్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కష్టాలు ఎల్లకాలం ఉండవు భయపడకండి

### మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్

### రెండో రోజు పులివెందుల పర్యటన



పులివెందుల అక్టోబర్ 30 (ఆంధ్రపత్రిక): కడప జిల్లా పర్యటనలో భాగంగా నేడు పులివెందులలోని భాకరాపురంలో ఉన్న క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్ కార్యకర్తలు ప్రజ లు, నేతలు, అభిమానులతో మమేకమ య్యారు. వారి బాధలు, కష్టాలు, సమ స్యలు వింటూ నేనున్నాను అంటూ భరోసాతో పాటు ధైర్యాన్ని కల్పించారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నన్నా యని పలువురు వైయస్ జగన్ దృష్టికి తీసుకొచ్చారు. టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన సూచించారు. కష్టాలు ఎల్లకాలం ఉండవని, ప్రతి ఒక్కరూ పోరాట పంథా ను ఎంచుకుని ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఇటీవల హింసాత్మక రాజకీయాలకు పాల్పడుతున్న కూటమి నేతల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పులివెందులలోని క్యాంపు కార్యాలయం కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజలతో కిక్కిరిసిపోయింది. కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు నేతలు అండగా నిలబడాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు వైయస్ జగన్ సూచించారు.క్యాంప్ కార్యాలయానికి వచ్చిన అందరినీ పేరుపేరునా పలక రించి వారి కష్టసుఖాలను తెలుసుకోవ డంతో పాటు వాటి పరిష్కారానికి చొరవ చూపారు.వైయస్ జగన్ ప్రజాదర్బార్‌లో ఉల్లి రైతులు కలిసి తమ సమస్యను చెప్పుకున్నారు, ఎకరాకు రూ. లక్ష పెట్టుబడి పెట్టినా కనీసం రవాణా చార్జీలు కూడా రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కనీస మద్దతు ధర అందుతుందా అని వైయస్ జగన్ వాకబు చేయగా తమకు అలాంటి మేలు ఒకటి కూడా జరగలేదని వారంతా తమ గోడు వెళ్ళబోసుకున్నారు. రైతులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చిన వైయస్ జగన్, వారి పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.

### ఆధార్ కార్డుల గోలమాల్‌కు పాల్పడిన

# ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోండి




**పీలేరు, అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** అన్నమయ్య జిల్లా పీలేరు మాలమహానాడు పీలేరు మండల శాఖ ఆధ్వర్యంలో ఆధార్ కార్డుల గోలమాల్ కు పాల్పడిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గుండ్లూరు రెడ్డెప్ప పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పీలేరు మండల తహసీల్దార్ భీమేశ్వర్ రావు కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శి గుర్రం లోకనాథం మాట్లాడుతూ దొడ్డిపల్లి పంచాయతీ బండమీద పల్లి ఎస్సీ కాలనికి చెందిన గుండూరు రెడ్డప్ప బాలంవారిపల్లి పంచాయతీ నూనెవాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ తనకు తెలియకుండా ఆధార్ కార్డులను గోల్ మాల్ చేసి తనదైన శైలిలో ఆధార్ సెంటర్ నిర్వాహకులకు తన చేతివాటం ప్రదర్శించి ఆధార్ కార్డులలో తన తల్లిదండ్రుల పేర్లను మార్చి తన తల్లి గుర్రం లక్ష్మీదేవి పేరును మార్చి గంగాపురం లక్ష్మీ గాను, తన తండ్రి పేరును గంగాపురం గంగయ్యగా మార్చి ఆధార్ కార్డులను గోల్ మాల్ చేశాడని ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉంటూ తన తల్లిదండ్రుల పేర్లను చట్టపరమైన విధివిధానాలను పాటించకుండా చట్ట వ్యతిరేకంగా మార్చిన ఆధార్ కార్డులపై విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు స్పందించిన తహసీల్దార్ ఆధార్ కార్డుల గోల్ మాల్ పై విచారణ జరిపి సదరు ఉపాధ్యాయుడిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు కార్యక్రమం మాలమహానాడు సీనియర్ నాయకులు కె. గట్టప్ప, మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ పాల్గొన్నారు

# ఘనంగా ముత్తు రామలింగం జయంతి వేడుకలు



**బంగారుపాళ్యం, అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** చిత్తూరు జిల్లా పలమనేరు మండలంలో ఏపీ పిరమలై కలర్ సంగం రాష్ట్ర కమిటీ సభ్యులచే ఫ్రీడమ్ ఫైటర్ సి టి యాక్ట్ అను చట్టాన్ని వ్యతిరేకించి యావత్ భారతదేశంలో బ్రిటిష్ వారితో పోరాటం చేసి విజయం సాధించిన వారిలో అతి ముఖ్యమైన వ్యక్తి పశుంపోన్ ముత్తు రామలింగం తేవర్ వారు.అలాగనే మన స్వతంత్ర పోరాట యోధులు వీరులు మన బెంగాల్ టైగర్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రాణ స్నేహితులు ఆధ్యాత్మిక వ్యక్తి తనకు వారసత్వంగా వచ్చిన సుమారు 6000 ఎకరాల పంట భూములను తన ఊరు చుట్టూ ఉన్న సుమారు 32 గ్రామాల ప్రజలకు కుల మతాలకు అతీతంగా దానాధర్మం చేసిన మహోన్నత వ్యక్తిశ్రీ పశుసుంపోన్ ముత్తురామ లింగం తేవర్ 116 వ జయంతి గురు పూజ స్మార్కోత్సవం చిత్తూరు జిల్లా పలమనేరు మండలంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు రాష్ట్ర అధ్యక్షులు సి ఈశ్వర్ తేవర్, ఉపాధ్యక్షులు సౌందరరాజ్ తేవర్, కాశీ మాయన్ తేవర్,చిత్తూరు జిల్లా పిరమలై కలర్ సంఘం పలమనేరు మండల మహిళ అధ్యక్షురాలు ఎన్ జయంతి తేవర్, పుంగనూరు మండలం అధ్యక్షురాలు ఎస్. షణ్బగం తేవర్ బంగారుపాల్యం మండలం అధ్యక్షురాలు ఎస్ అరుణ్ మనీ తేవర్,మహిళా కమిటీ సభ్యులు పాల్గొని గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# కల్వర్టు మరమ్మతులు స్వయంగా చేసుకున్న విద్యార్థులు



**సోమల అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి -బసవ పల్లి మార్గమధ్యంలోని తాత్కాలిక మట్టి రోడ్డు ఈనెల లో కురిసిన భారీ వర్షానికి కొట్టుకుపోవడంతో ఆ తర్వాత అధికారులు సందర్శించి తాత్కాలిక డైవర్షన్ రోడ్డు నిర్మాణం చేయించగా అది కూడా భారీ వర్షానికి పూర్తిగా కొట్టుకుపోయింది. రోజులు గడుస్తున్నా పాలకులు అధికారులు పట్టించుకోక పోవడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు కలసి కల్వర్టు ఉన్న ప్రాంతంలో పైపులపై మట్టిని శ్రమదానంతో చదును చేసుకుని రాకపోకలను కొనసాగిస్తున్నారు. పెదవుపరపల్లి నుండి కూత వేటు దూరంలోని గ్రామాలకు వెళ్లాలన్న కిలోమీటర్ల దూరం చుట్టు చుట్టి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడడం కల్వర్టు నిర్మాణం చేయకపోవడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు నడిచి వెళ్లేందుకు, ద్విచక్ర వాహనాలు వెళ్లేందుకు మార్గాన్ని ఏర్పరచుకున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు పాలకులు పట్టించుకోని కల్వర్టు నిర్మాణాన్ని చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు.

# కిక్కిరుస్తున్న టపాకాయల దుకాణాలు



**సోమల. అక్టోబరు 30 (ఆంధ్ర పత్రిక) :** దీపావళి పండుగ సందర్భంగా మండలంలోని సోమల, కందూరు గ్రామాలలో ఏర్పాటుచేసిన టపాకాయల విక్రయ దుకాణాలు టపాకాయల కొనుగోలుదారులతో రద్దీగా కనిపిస్తున్నాయి. చిన్నపిల్లలు యువకులు టపాకాయలు కాల్చేందు కు ఆసక్తి చూపిస్తారు దీంతో దుకాణాల వద్ద పిల్లలకు కొనిచ్చేందుకు తల్లిదండ్రులు యువకులు తమంతకు తామే టపాకాయలు కొనుక్కునేందుకు దుకాణాల వద్దకు వస్తుండడంతో కొనుగోలుదారులతో రద్దీగా దుకాణాలు కనిపిస్తున్నాయి. అయితే ధరలు టపాకాయల మోత కన్నా అధికంగా ఉండడంతో అమ్మకాలు కాస్త మందకుండిగా సాగుతున్నాయి.

# కోసిగి మండలాన్ని కరువు మండలముగా ప్రకటించండి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

**కర్నూలు అక్టోబర్ 30(ఆంధ్రపత్రిక):** కోసిగి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోసిగి మండల అధ్యక్ష కార్యదర్శులు వీరేష్ పూజారి శ్రీనివాసులు గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ లో ఒకవైపు వర్షాభావం మరోవైపు అధిక వర్షాల వల్ల దిగుబడి రాక కాస్త కూసో వచ్చిన దిగుబడికి గిట్టుబాటు ధర లేక రైతులు నష్టాలు మూటగట్టుకున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా ఈ మండలంలో పనులు లేకపోవడంతో దూరప్రాంతాలకు వలసలు పోతున్నారని కళ్లముందు నష్టం కనబడుతున్న ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల్లో కోసిగి లేకపోవడం విచారకరమని ఈ ప్రభుత్వం కళ్లుండి చూడలేని కబోదిగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కోసిగి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని అదేవిధంగా వలసలు నివారించాలని వారు కోరారు.లేనిపక్షంలో ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

# కడప జిల్లా కరువు ప్రాంతంగా కూటమి ప్రభుత్వానికి కనపడలేదా?

### జిల్లా పై కక్ష సాధింపు ఎందుకు..!

### గాలి చంద్రా సిపిఐ జిల్లా కార్యదర్శి




**కడప అక్టోబర్ 30 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించిన 54 కరువు మండలాల జాబితాలో కడప జిల్లాలో ఒక్క మండలం కూడా లేకపోవడం చాలా దారుణమని స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్లో రాయలసీమ పరిధిలోని 5 జిల్లాల్లో 54 మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. నైరుతి ఋతుపవనాలు సీజన్లో (జూన్ - సెప్టెంబర్) రాష్ట్ర సాధారణ వర్షపాతం 574.7మిమీ ఉండగా 681.6మిమీ వర్షపాతం నమోదైందన్నారు. అయినప్పటికి కొన్ని మండలాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం మరియు డ్రై స్పెల్ నమోదైందన్నారు. కేంద్ర వ్యవసాయ శాఖ కరువు మాన్యువల్ ప్రకారం రెండు మ్యాన్డేటరీ సూచికలు ( వర్షపాతం మరియు డ్రై స్పెల్) మరియు నాలుగు ఇంపాక్ట్ సూచికలు ( వ్యవసాయ క్రాప్ ఏరియా, రిమోట్ సెన్సింగ్, సాయిల్ మోయిస్చర్, హైడ్రాలజీ), క్షేత్రస్థాయిలో వాస్తవాలతో కూడిన జిల్లా కలెక్టర్ నివేదిక (పంట నష్టం 33% మరియు అంతకంటే ఎక్కువ) నియమాల ప్రకారం ఖరీఫ్-2024లో 27 మండలాల్లో తీవ్ర కరువు, 27 మండలాల్లో మధ్యస్థ కరువు ప్రకటించినట్లు తెలిపారు. కర్నూల-2అనంతపురం-7,శ్రీసత్యసాయి-10, అన్నమయ్య-19, చిత్తూరు-16 మండలాల్లో కరువు నిలబడినట్లు ప్రకటించిన విపత్తుల నిర్వహణ సంస్థ కడప జిల్లాలో కరువు కనపడలేదా అని ప్రశ్నించారు.కడప జిల్లాలోని 36 మండలాలలో 2024 ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 77,169 ఎకరాలకు గాను 66998 ఎకరాలు సాగు అయినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి అన్నారు. సాగు చేసిన పంటలన్నీ తీవ్ర వర్షాభావంతో ఎండిపోయాయన్నారు. అతను దాటి కురిసిన వర్షాల వల్ల రైతులకు పెద్ద ప్రయోజనం కలగలేదన్నారు. జిల్లాలోని పెద్ద ముడియం, కలసపాడు, తొండూరు మండలాల్లో సాధారణ వర్షపాతం కంటే తక్కువ నమోదయింది అన్నారు. అయినా కూడా ఈ మండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చకపోవడం విచారకరం అన్నారు. ప్రాథమిక సమాచారం అంచనా ప్రకారం 20 మండలాల్లో కరువు విలయతాండవం చేసిందన్నారు. జిల్లాలో రైతులు ఇన్సూరెన్స్ ప్రీమియం ఇఫ్కో, లంబ కంపెనీలకు కూడా చెల్లించాలన్నారు. అన్ని విధాలా నష్టపోయిన రైతాంగాన్ని పంటల బీమా, పెట్టుబడి రాయితీ పరిహారం చెల్లించి ఆదుకోవాల్సిన ప్రభుత్వం కంపెనీలు ఉద్దేశపూర్వకంగానే కేంద్ర ప్రభుత్వ కరువు మాన్యువల్ ప్యారా మీటర్స్ నమోదులో చేతివాటం ప్రదర్శించి రైతుల నోట్లో మట్టి కొట్టారన్నారు..

# ప్రజల ప్రాణాలతో చేలాగాట మాడుతున్న ఆర్ అండ్ బి అధికారులు



చెన్నేకొత్తపల్లి అక్టోబర్ 30(అంధ్రపత్రిక ): సురక్షితమైన ప్రయాణానికి రోడ్ల యొక్క ప్రాధాన్యత చాలా ప్రాముఖ్యం. క్షేమంగా గమ్యం చేరుకోవాలంటే సరియైన విధంగా రోడ్ల సౌకర్యం ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రోడ్ల యొక్క నిర్మాణానికి, భద్రతకు ప్రథమ స్థానం ఇస్తున్నాయి. అయితే ధర్మవరం డివిజన్ పరిధిలోని రోడ్ల, భవనాల శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రయాణికులు, వాహన చోదకులు అర చేతిలో ప్రాణాలు పెట్టుకొని, ప్రయాణిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చలగాటు మాడుతున్న ఆర్ అండ్ బి శాఖ అధికారులు అని ఈ రోడ్డులో ప్రయాణించే ప్రతి ఒక్కరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వివరాల మేరకు ధర్మవరం పట్టణం నుండి చెన్నేకొత్తపల్లి మండలంలోని ఎన్ ఎస్ గెట్ వరకు ఉన్న రోడ్డు గుంతల మయం అయింది. ఈ రోడ్డులోని ప్యాదిండి గ్రామం వద్ద, చందమురు క్రాస వద్ద, బసినేపల్లి క్రాస్ వద్ద, అలాగే నాగసముద్రం క్రాస్ వద్ద పెద్ద, పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. తాడిమర్రి మండల కేంద్రంలోని బి సి హాస్టల్ లో వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్న చెన్నేకొత్తపల్లి గ్రామానికి చెందిన పాముల నాగరాజు కొన్ని నెలలు క్రీతం తాడిమర్రి నుండి చెన్నేకొత్తపల్లి కి ద్విచక్ర వాహనంపై వస్తుండగా నాగసముద్రం క్రాస్ వద్ద రోడ్డులో ఏర్పడిన గుంతలో అదుపు తప్పి, తలకు తీవ్రమైన గాయాలు తగిలి, బెంగళూరు లోని ఓ ప్రవేట్ ఆస్పత్రిలో మృతి చెందియున్న సంఘటన తెలిసిన విషయమే, అప్పటి నుండి ఇప్పటివరకు ఎంతో మంది ప్రయాణికులు ఈ రోడ్డులో ఏర్పడిన గుంతల కారణంగా అదుపై త్రప్పి క్రింద పడి. కాళ్లు, చెతులు విరిగిన సంఘటన లు సహితం చోటు చేసుకున్నాయి. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ఎన్ డి ఎ ప్రభుత్వం ఇటివల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రోడ్లలో ఏర్పడన గుంతులకు ప్యాచ్ వర్క్ లు పూర్తి చేసి రోడ్లను బాగు పరచి, ప్రయాణికులు, చోదకులు సురక్షితంగా. గమ్యం చేరుకొనే విధంగా చేసి ప్రభుత్వానికి ప్రజలలో మంచి పేరును తీసుకొని రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశిస్తున్నా రు. అయతే క్షేత్ర స్థాయిలో ఆర్ అండ్ బి శాఖా అధికారులు నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రయానికులు, వాహన చోదకులు ఆరచేతిలో ప్రాణాలను పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్య ధోరణిని విడనాడి ఎన్ ఎస్ గెటు నుండి ధర్మవరం పట్టణం వారికి ఉన్న రోడ్డు. లో ఏర్పడిన గుంతులను పూడ్చి వేసి, వాహన చోదకుల సౌకర్యం తో పాటుగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలలో మంచి పెరు ను తీసుకొని రావాలని ఆ రోడ్డులో ప్రయాణించే ప్రతి ఒక్కరు ఆశిస్తున్నా రు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ రొడ్డులో ఏర్పడిన గుంతులకు మరమ్మత్తులు చేస్తారో లేదంటే అలాగే నిద్దుర మత్తులో వుంటారో వేచిచూద్దాం.

# ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

### ఆరోగ్యమే మహాభాగ్యం,ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయొద్దు

### వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి



**ఓడిచెరువు, అక్టోబర్ 30(ఆంధ్రపత్రిక):** ఆరోగ్యమే మహాభాగ్యమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.ఓడిచెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 50 లక్షలతో నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ సెంటర్ భవనాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,జిల్లా వైద్యాధికారిని మంజుల వాణి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ...సమాజ మార్పుల వల్ల వాడుతున్న ఆహారం నీటి పరిస్థితుల వల్ల అనేక జబ్బులు మనిషికి వస్తున్నాయని వాటి నిర్మూలనకు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.ఏదైనా జబ్బు వచ్చిన వెంటనే సంబంధిత ప్రభుత్వ డాక్టర్ ను సంప్రదించి పరీక్ష చేయించుకోవాలని తెలిపారు.ఇలాంటివి ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ నాణ్యమైన ఆహారాన్ని తీసుకొని కాంచిన వేడి నీటిని తాగాలని ప్రజలకు సూచించారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అందుకు నిత్యం సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఎమ్మెల్యే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించినప్పుడే అలాంటి వైద్యులకు సమాజంలో తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు.ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచుకొని మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ...మంచి ఆహారపు అలవాట్లను ప్రతి ఒక్కరూ అలవర్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు.జబ్బుతో ఉన్న రోగి డాక్టర్ ను దేవుడితో కొలుస్తారని పేర్కొన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా మనిషి ఆరోగ్యపు అలవాట్లు మార్చుకోవాలని తెలిపారు.ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని పేర్కొన్నారు.ప్రతి పేద వాడికి ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య సేవలు అందిస్తోందని,దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్,డీఐఒ నాగేంద్ర నాయక్,ఓడిచెరువు మండల వైద్యాధికారులు భాను ప్రకాష్,కమల్ రోహిత్,ఆర్ అండ్ బి ఈ.సంజీవయ్య,డిఏ కంబగిరి స్వామి,టీడీపీ మండల కన్వీనర్ జయచంద్ర,మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి,పీట్లా సుధాకర్,కాంట్రాక్టర్ లోకేశ్వర్ రెడ్డి,ల్యాబ్ టెక్నిషియన్ నరేంద్ర,ప్రసాద్,టీడీపీ,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరుల త్యాగం...

# కొవ్వొత్తుల ర్యాలీ

**అమడగూరు, అక్టోబర్ 30 (ఆంధ్రపత్రిక) :** పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిదని మండల యస్ఐ వెంకటనారాయణ తెలిపారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వారిని స్మరిస్తూ పోలీసులు గ్రామ ప్రజలతో కలిసి బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

అనంతరం అమరవీరులకు పోలీసు యంత్రాంగంతో కలిసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా యస్ఐ వెంకటనారాయణ మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరులను ప్రజలు మరవద్దని,వారి త్యాగాలను స్మరిస్తూ,వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సుధాకర్,భాస్కర్,జబీవుల్లా,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆశా వర్కర్స్ వేతనాలు పెంచాలి



**కర్నూలు అక్టోబర్ 30(ఆంధ్రపత్రిక):** ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి కోశాధికారి ఎ.కమల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని బుధవారం వెలగపూడి లోని గ్రామ సచివాలయం లోవారి ఛాంబర్ లో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కె.ధనలక్ష్మి మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్ కి వేతనాలు పెంచాలని ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని కానీ రాష్ట్రంలో కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ గా గిరిజన ప్రాంతంలో పనిచేస్తున్న 2361 మందిని ఆశా వర్కర్లుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.ఆశా వర్కర్స్ తో గత ఫిబ్రవరిలో ప్రభుత్వం చర్చలు జరిపి అంగీకరించిన జీవోలను వెంటనే విడుదల చేయాలని కోరారు.అలాగే ప్రభుత్వ సెలవులు మెడికల్ లీవ్ వేతనంతో కూడిన మెటర్నటీ లీవ్ అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇన్సూరెన్స్ సౌకర్యం మట్టి ఖర్చులు ఇవ్వాలన్నారు.మరి సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆశాల నియామకాన్ని ప్రభుత్వమే చేపట్టాలని రాజకీయ జోక్యం తగ్గించాలని అన్నారు.మరియు ఏఎన్ఎమ్ జిఎన్ఎమ్ ట్రైనింగ్ పొందిన ఆశా వర్కర్స్ కు ఏఎన్ఎమ్ హెల్త్ సెక్రెటరీ స్టాఫ్ నర్స్ నియామకాల్లో వెయిటేజ్ ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### డిగ్రీ చదువుతున్న విద్యార్థులకి పెండింగ్లో ఉన్న 3,480 కోట్ల రూపాయలు

# ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్‌లను వెంటనే విడుదల చేయాలి



**బద్వేలు క్టోబర్ 30 (ఆంధ్రపత్రిక):** ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో బుధవారం బద్వేల్ మండలంలోని తహసిల్దార్ ఉదయ్ భాస్కర్ రాజుకి వినతి పత్రం అందజేసిన ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శు లు ఎద్దు రాహూల్, వీరపోగు రవి.ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎద్దు రాహూల్, వీరపోగురవి మాట్లాడుతూ... డిగ్రీ, ఇంజనీరింగ్,బి-ఫార్మసీ వంటి ఉన్నత మైన విద్యలో పెండింగ్లో ఉన్నటువంటి రియంబర్స్మెంట్ దాదాపుగా 3480 కోట్లు రూపాయలు పెండింగ్ లో ఉంది నూతన ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువగళం పాదయాత్రలో సందర్భంగా అధికారం వస్తే నెల రోజుల్లో రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పిన ప్రస్తుత విద్యాశాఖ మంత్రి గారు వాటి గురించి మాట్లాడడం లేదు ఇప్పటి 2024-2025 విద్య సంవత్సరం ప్రారంభమైనది 1,3,5 సెమిస్టర్ లకు పరీక్ష ఫీజులు కట్టాలని యూనివర్సిటీ నుంచి సర్కిల్ వచ్చింది ఇప్పటికి కొన్న ప్రైవేట్ కళాశాలలో యాజమాన్యం పెండింగ్లో ఉన్న మొత్తం డబ్బు చెల్లించాలని విద్యార్థులకు ఒత్తిడి గురిచేస్తుంది కానీ ప్రభుత్వం డబ్బులు జమ చేయడం లేదు డబ్బు కట్టాలని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడికి గురి చేస్తున్నారు ఇప్పటికి అయినా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ విడుదల చేయాలని మండల ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం పిలుపునివ్వడం జరిగింది అదేవిధంగా నవంబర్ 6వ తేదీన చలో కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది అదేవిధంగా ఎన్నిక సందర్భంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నారు గత ప్రభుత్వం మధ్యాహ్న భోజనం రద్దు చేసింది నూతనంగా మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పున ప్రారంభిస్తామని ప్రస్తుత విద్యాశాఖ మంత్రి గారు నారాలోకేష్ హామీ ఇవ్వడం జరిగింది . ఇప్పటికైనా స్పందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు బన్నీ , రాజేష్, తల్వార్ ఇతదితరులు పాల్గొన్నారు .

## టపాకాయలు విక్రయించేవారు

## పోలీస్ వారి నిబంధనలు పాటించాలి : రామగిరి సి ఐ వి. శ్రీధర్



**చెన్నేకొత్తపల్లి అక్టోబర్ 30 (ఆంధ్రపత్రిక ):**దీపావళి పండుగను పురస్కరించుకుని టపాకాయలు విక్రయించే దుకాణాల దారులు పోలీస్ వారి నిబంధనలు పాటించాలని, అలాగే ఈ పండుగను పురస్కరించుకుని టపాకాయలు కాల్చే వారు జాగ్రత్తలు పాటించి ఎలాంటి దుర్ఘటన లు చోటు చేసుకోకుండా , కుటుంబ సభ్యులతో. కలిసి ఈ యొక్క దీపావళి పండుగను జరుపుకోవాలని రామగిరి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. శ్రీధర్ అన్నారు. బుధువారం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణములో ఏర్పాటు చేసిన టపాకాయలు దుకాణాలను చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తో కలిసి పరిశీలించారు. దుకాణాదాల యజమానులు తప్పనిసరిగా పోలీసుల వారి నిబంధనలు పాటిస్తూ, ఈ టపాకాయుల వ్యాపారానికి సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల ద్వారా అనుమతులు కలిగియుండాలని దుకాణాల వారికి తెలియ చేశారు. అలాగే టపాకాయలు కాలిచే వారు కూడా జాగ్రత్తలు పాటించి ఎలాంటి దుర్ఘటనలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలి అన్నారు.

## రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలు

### బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధా డి.సి గోవిందరెడ్డి



**బద్వేలు అక్టోబర్ 30 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రములో శాంతి భద్రతలు క్షీణించి పోయాయని, చంద్రబాబు పాలనలో నేరాలు ఘోరాలు పెరిగిపోతున్నాయని బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఆరోపించారు. పెట్రోల్ దాడిలో మరణించిన మైనర్ బాలిక దస్తగిరమ్మ కుటుంబానికి మాజీ సిఎం జగన్ ప్రకటించిన ఆర్థిక సాయంలో భాగంగా బుధవారం పట్టణంలోని రామాంజనే యనగర్ లో వున్న దస్తగిరమ్మ తల్లితండ్రులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు సంయుక్తంగా చెక్ ను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించి పోయాయని, చంద్రబాబు పాలనలో నేరాలు ఘోరాలు అధికమయ్యాయని విమర్శించారు. చంద్రబాబు 5నెలల పాలనలో రాష్ట్రంలొ 77ఘోరాలు చోటు చేసుకున్నాయని వారు,ఆరోపించారు.గత నెల 19న పెట్రోల్ దాడిలో గాయపడిన దారుణ ఘటనలో మైనర్ బాలిక దస్తగిరమ్మ మృతి చెందడం బాధాకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసిన దారుణ ఘటనలో ఉత్తమ విద్యార్థిని బలికావడం ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్మోహన్ రెడ్డి వస్తున్న విషయం తెలుసుకున్న అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు హడావుడిగా వచ్చి బాధితులను పరామర్శించారన్నారు.జగన్మోహన్ రెడ్డి తన పాలనలో మహిళల రక్షణకు దిశ చట్టం చేయడం జరిగిందన్నారు.ప్రతిపక్ష పార్టీగా ప్రజలకోసం వైసిపి తన పాత్రను సమర్థవంతంగా పోషిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రమణారెడ్డి, సుందరరామిరెడ్డి, సింగసాని గురుమోహన్, ఓతూరి రసూల్, బంగారు శీనయ్య,సరిటాల మౌలాలి, కేశవరెడ్డి, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ఆధార్ క్యాంపు కార్యక్రమం

### డిజిటల్ అసిస్టెంట్ అశోక్



**అమడగూరు, అక్టోబర్ 30 (ఆంధ్రపత్రిక):** ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ఆధార్ కార్డుల్లో బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని డిజిటల్ అసిస్టెంట్ అశోక్ పేర్కొన్నారు. బుధవారం మండల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆధార్ క్యాంపు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిజిటల్ అసిస్టెంట్ అశోక్ మాట్లాడు తూ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు.కనీసం పదేళ్ల వ్యవధిలో ఒక్కసారైనా ఆధార్ కార్డులో బయొమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని,పదేళ్ల వ్యవధిలో ఒక్కసారి కూడా తమ ఆధార్ కార్డులో బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకొని వారికి ప్రభుత్వం గ్రామ,వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తోంది అన్నారు.విద్యార్థుల కోసం పాఠశాలల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నామని అన్నారు.ఆధార్ లో బయొమెట్రిక్ (ఫొటో,ఐరిస్,ఫింగర్ ప్రింట్) అప్‌డేట్,పేరు మార్పు,పుట్టిన తేదీ వివరాల మార్పు,జెండర్,చిరునామా మార్పు సేవలతో పాటు కొత్తగా ఆధార్ వివరాల నమోదు,ఆధార్ కార్డు డౌన్‌లోడ్ సేవలను కూడా ఆ క్యాంపుల్లో పొందవచ్చు అన్నారు. విద్యార్థులు ప్రత్యేక ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని డిజిటల్ అసిస్టెంట్ అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్,అధ్యాపకులు రఘునాథ్ రెడ్డి,ఇదాదుల్ల,సూర్యప్రకాష్ రెడ్డి,సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీలలో ఎన్.ఎస్.పి.ఆర్. విద్యార్థినుల ప్రతిభ




**హిందూపురం, అక్టోబర్ 30 (ఆంధ్ర పత్రిక):** పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు శాఖ నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో రెండింటి లోనూ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ప్రిన్సిపల్ డాక్టర్ యమ్. ప్రగతి ప్రశంసించారు.స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీకాం (కంప్యూటర్ అప్లికేషన్) ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎ.మదీహా, యస్. సిరివల్లి కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా కొనసాగుతూ ఇటీవల పోలీస్ శాఖ నిర్వహించిన వక్తృత్వపు, వ్యాసరచన పోటీలలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం కళాశాలకే గర్వకారణమని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. కళాశాల కీర్తి ప్రతిష్టలు పెంపొందడానికి, కళాశాల స్థాయిని ఉన్నత స్థానానికి తీసుకెళ్లడానికి విద్యార్థులంతా కృషికలపాలని ప్రిన్సిపల్ ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి. వెంకటేశులు, అధ్యాపకులు డా. ఇ.శ్రీధర్, డా. ఎస్.శ్రీలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ బి నరసింహులు, సిబ్బంది పాల్గొని విజేతలను ప్రశంసించారు.

# ప్రజలకు మెరుగైన కంటి వైద్యం అందించడానికి కృషి చేస్తున్న అమీలీయో హాస్పిటల్ యాజమాన్యానికి నా ధన్యవాదాలు

## టీడీపీ ఇంచార్జ్ శ్రీ ఎన్. రాఘవేంద్ర రెడ్డి




మంత్రాలయం,అక్టోబరు 30 ,(ఆంధ్ర పత్రిక) : మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ ఆదేశాల మేరకు పెద్దకడుబుర్ మండలంలో నిన్న జరిగిన అమీలీయో హాస్పిటల్ లో ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరంలో దాదాపుగా 40 మంది వృద్ధులకు కంటి చూపు మందగించిందని కర్నూల్ అమీలీయో ఆసుపత్రి ప్రతినిధి, అప్టికల్స్ అసిస్టెంట్ సింహ ఈరన్న కర్నూల్ అమిలియో హాస్పిటలో మెరుగైన కంటి వైద్యం చేస్తామని ఈ రోజు దాదాపు 40 మంది వృద్ధులను మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి మరియు వారి సోదరులు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఎన్.రామకృష్ణ రెడ్డి ఆదేశాల మేరకు హాస్పిటల్ కు తీసుకువెళ్లడం జరిగింది.అనంతరం రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అంటూ,కంటి రోగులను గుర్తించి వారికి ఆరోగ్య శ్రీ కింద మెరుగైన కంటి వైద్యం అందించడానికి కృషి చేస్తున్న అమీలీయో హాస్పిటల్ యజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో

# ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం





తిరుపతి, అక్టోబరు 30 ,(ఆంధ్ర పత్రిక) : తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో బుధవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో అక్టోబరు 31వ తేదీ దీపావళి ఆస్థానం సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 7 నుండి 10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా ఆలయాన్ని శుద్ధి చేసి, పసుపు, కుంకుమ, చందనం, సీకాయ, నామం, కర్పూరం, కిచిలిగడ్డ, కస్తూరి పసుపు, పచ్చాకు తదితరాలతో తయారు చేసిన సుగంధ ద్రవ్యాన్ని గర్భాలయ గోడలకు పూశారు. అనంతరం ఉదయం 11 గంటల నుండి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, వీజీవో శ్రీమతి సదాలక్ష్మీ, ఏఈవో రవి, సూపరింటెండెంట్ సోమ శేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**పరదాలు విరాళం**

తిరుపతికి చెందిన శ్రీ మణి అనే భక్తుడు శ్రీ కోదండరామ స్వామి ఆలయానికి రెండు పరదాలు, ఒక కురాళం విరాళంగా అందించారు.

**అక్టోబర్ 31న దీపావళి ఆస్థానం**

శ్రీ కోదండరామాలయంలో దీపావళి సందర్భంగా అక్టోబర్ 31వ తేదీ గురువారం రాత్రి 7 గంటలకు తిరుపతి శ్రీగోవిందరాజస్వామివారి ఆలయం నుండి నూతన వస్త్రాలు, దోశపడి, దీపాలు తీసుకువచ్చి శ్రీకోదండరామస్వామివారికి సమర్పిస్తారు. అనంతరం ఆలయంలో దీపావళి ఆస్థానం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమావాస్యనాడు ఆలయంలో నిర్వహించే సహస్ర కలశాభిషేకం, హనుమంత వాహనసేవలను టీటీడీ రద్దు చేసింది.

## 44 లక్షల రూపాయల విరాళంతో

# ఒకరోజు అన్నప్రసాద వితరణకు అవకాశం




**దాతలు స్వయంగా వడ్డించవచ్చు దాతల పేరు ప్రదర్శన**

**తిరుమల మరియు తిరుపతి కలిపి రోజుకు**

**దాదాపు 2.5 లక్షల మందికి అన్న ప్రసాద వితరణ**





తిరుమల, అక్టోబరు 30 ,(ఆంధ్ర పత్రిక) :తిరుమల శ్రీవారి దర్శనార్థం దేశ విదేశాల నుండి విచ్చేసే లక్షలాది మంది భక్తులకు రుచిగా, శుచిగా ఒక రోజు అన్నప్రసాదాలు అందించేందుకు టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టు ఒక రోజు విరాళ పథకం ప్రారంభించిన విషయం విదితమే.అన్నప్రసాద వితరణ కోసం విరాళాల వివరాలు : ఒక రోజు పూర్తిగా అన్నప్రసాద వితరణ రూ.44 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా ఉదయం అల్పాహారం కోసం రూ.10 లక్షలు, మధ్యాహ్న భోజనం కోసం రూ.17 లక్షలు, రాత్రి భోజనం కోసం రూ.17 లక్షలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.విరాళం అందించే దాత పేరును వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. అదేవిధంగా దాతలు తమ కోరిక మేరకు ఒకరోజు ఇక్కడ అన్నప్రసాదాలు వడ్డించే అవకాశాన్ని పొందవచ్చును.

**తిరుమల, తిరుపతిలలో అన్నప్రసాదాలు వితరణ ప్రాంతాలు**

ప్రస్తుతం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కాంప్లెక్స్, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -1, 2లోని కంపార్ట్‌మెంట్లు, బయటి క్యూలైన్‌లు, పీఏసీ-4(పాత అన్నప్రసాదం ), పీఏసీ-2, తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం, శ్రీనివాసం, విష్ణునివాసం కాంప్లెక్సులు, రుయా ఆసుపత్రి, స్విమ్స్, మెటర్నిటీ ఆస్పత్రి, బర్డ్, ఎస్వీ ఆయుర్వేద ఆస్పత్రి, తిరుచానూరులోని అన్నప్రసాద భవనంలో భక్తులకు ఉచితంగా అన్నప్రసాద వితరణ జరుగుతోంది.తిరుమలలోని ఫుడ్ కౌంటర్లలో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్-1, 2లోని కంపార్ట్‌మెంట్లు, వృద్ధులు, దివ్యాంగులు వేచి ఉండే కాంప్లెక్స్, రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శన కాంప్లెక్స్, ప్రధాన కల్యాణకట్టలలో టీ, కాఫీ, చంటిపిల్లలకు పాలు అందిస్తున్నారు.ప్రస్తుతం టీటీడీ అన్న ప్రసాద విభాగం తిరుమల మరియు తిరుపతిలలో రోజుకు దాదాపు 2.5 లక్షల మందికి అన్న ప్రసాద వితరణ ( టీ, కాఫీలు, పాలు కలిపి) చేస్తున్నది.

# వార్డు అభివృద్ధి పేరుతో కౌన్సిలర్లు పార్టీ ఫిరాంపులు సిగ్గుచేటు









ఎమ్మిగనూరు. అక్టోబరు 30 ,(ఆంధ్ర పత్రిక) :వార్డుల అభివృద్ధి పేరుతో కొంత మంది వైసిపి కౌన్సిలర్లు స్వార్థ ప్రయోజనాల అభివృద్ధి కోసం పార్టీ ఫిరాంపులు చేసి అదికార పార్టీ కండువా కప్పుకోవడం సిగ్గుచేటుగా వుందని మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశంలో వైసిపి కౌన్సిలర్ శివకుమార్ నిలదీసిన సంఘటన చోటు చేసుకుంది పార్టీ ఫిరాంపులు కౌన్సిలర్లు. వైసీపీ కౌన్సిలర్లు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. బుధవారం మున్సిపల్ సమావేశ భవనం నందు ఏర్పాటు చేసిన సాధారణ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ రఘు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం మున్సిపల్ అజెండాలు అంశాలను తీర్మానం కోసం తిలకిస్తుండగా వార్డు అభివృద్ధి పనులు కాంట్రాక్టర్ కు అప్పజెప్పే విషయంపై కౌన్సిలర్ శివకుమార్ అభ్యంతరం తెలిపారు. అలాగే మెప్మా ఆర్పీల విషయంలో అవకతవకలు జరుగుతున్నాయి 18. 9వ వార్డు లోశివ గంగమ్మ. నూర్జహాన్ సక్రమంగా విధులు నిర్వహిస్తున్న రాజకీయంగా అధికారులు దూరం పెట్టడం జరిగింది ఇది మంచి పద్ధతి కాదని నిలదీసి ఆర్పీలకు వైసిపి అండగా వుంటామన్నారు. వై డబ్ల్యూఎస్ గ్రౌండు స్థలం ఆక్రమణకు గురయ్యాయని పదే పదే టిడిపి కౌన్సులర్ దయాసాగర్ లేవనెత్తేవారు. ఆక్రమణలు విషయంపై ప్రస్తుతం టిడిపి కౌన్సిలర్ దయాసాగర్ అధికారం చేపట్టిన వెంటనే ఆక్రమణ షెడ్యూల్ తొలగిస్తాని గొప్ప గొప్ప ప్రగల్భాలు పలికారు ఎమి అయ్యావని వైసిపి కౌన్సిలర్ శివకుమార్ నిలదీశారు.

## సాధారణ కౌన్సిల్ సమావేశం

వైసీపీ కండువా వేసుకుని కౌన్సిలర్ గా గెలిచి తెలుగుదేశం పార్టీ చేరుతున్నారు. ఎదో సాధించామని విర్రవీగు తున్నారు తప్పా సొంత కుటుంబాల అభివృద్ధి కోసం పార్టీ ఫిరాంపులు చేశారని వైసిపి కౌన్సిలర్ శివకుమార్ ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాంపుల కౌన్సిలర్లు టిడిపి కౌన్సులర్ దయాసాగర్ జోక్యం చేసుకుని గత ఐదేళ్లలో ఎక్కడ అభివృద్ధికి నోచుకోలేదని టిడిపి అధికారంలో వార్డు అభివృద్ధి కోసం దోహద పడుతుందని తెలుసుకోవాలని వైసిపి కౌన్సిలర్ టిడిపి కౌన్సులర్ పార్టీల మధ్య వాగ్వివాదం చోటుచేసుకోవడం తో కౌన్సిల్ సమావేశాన్ని మధ్యలో ముగించారు. పార్టీ ఫిరాంపు కౌన్సిలర్ స్వాతి. వాహిద్ మాట్లాడుతూ పార్టీలు మారడం సర్వసాధారణమే వార్డు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చేందుకు అదికార పార్టీ కండువా కప్పుకోవాల్సిన దుస్థితి కారణం వైసిపి ప్రభుత్వం దే అన్నారు. టిడిపి లో చేరిన ఇద్దరు మహిళా కౌన్సిలర్లును సిగ్గు మొగ్గు అని సంబోధించడం బాధకరం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ లు ఎఈ లు. సిబ్బంది పాల్గొన్నారు.

## నవంబరు 4 నుండి 11వ తేదీ వరకు

# వస్త్రాల ఈ - వేలం

తిరుపతి, అక్టోబరు 30 ,(ఆంధ్ర పత్రిక) : తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు ఇతర అనుబంధ ఆలయాలకు భక్తులు కానుకగా సమర్పించిన వస్త్రాలను నవంబరు 4 నుండి 11వ తేదీ వరకు ఈ - వేలం ( ఆన్ లైన్ లో) వేయనున్నారు. కొత్తవి/ఉపయోగించిన/పాక్షికంగా దెబ్బతిన్న వస్త్రాలు 358 లాట్లు ఉన్నాయి. ఇందులో ఆర్ట్ సిల్క్/ పాలిస్టర్ దోతీలు, ఉత్తరీయాలు, ఆర్ట్ సిల్క్/ పాలిస్టర్ /నైలాన్ /నైలెక్స్ చీరలు, ఆఫ్ చీరలు, క్లాత్ బిట్స్, బ్లౌజ్‌పీస్‌లు, ఉత్తరీయాలు, టర్కీ టవళ్లు, లుంగీలు, శాలువలు, బెడ్‌షీట్లు,హుండీ గల్లేబులు, దిండుకవర్లు, పంజాబి డ్రెస్ మెటీరియల్స్, జంకాళం కార్పెట్లు, దుప్పట్లు, కర్టన్లు, గర్భగృహ కురాళాలు, బంగారువాకిలి పరదాలు, శ్రీవారి గొడుగులు ఉన్నాయి. వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429 నంబరులో సంప్రదించవచ్చు.

## తెలుగుదేశం పార్టీలో

# చెరిన బదినేహాల్ వైసిపి కార్యకర్తలు

**తెదేపా కండువా కప్పి పార్టీ లోకి**

**ఆహ్వానించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసు రెడ్డి**




మంత్రాలయం, అక్టోబరు 30 ,(ఆంధ్ర పత్రిక) : కౌతాళం మండలం బదినేహాల్ గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వారికి తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు తెలుగుదేశం పార్టీ లో చేరిన వారు మాదిగ మల్లికార్జున, నాగేష్, అయ్యప్ప,మాలాజీ ముకప్ప, పెద్ద మొద్ది అయ్యప్ప తదితరులు దాదాపు ముప్పై మంది టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప ధని అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు అనంతరం పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మీకు ఏ సమస్య వచ్చినా మీకు అండగా ఉంటాం అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కౌతాళం టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్ ధని, దమ్మలదిన్ని సర్పంచ్ రమేష్ గౌడ్, బాపురం వెంకటరెడ్డి, దోడ్డన్న గౌడ్,కురుగోడు, రాజబాబు,రహ్మాన్, సిద్దు , సల్మాన్ రాజు, ఉమేష్ గౌడ్,విరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి

# పవిత్రోత్సవాలు

తిరుపతి,అక్టోబరు 30 ,(ఆంధ్ర పత్రిక) : శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన పవిత్రోత్సవాలు బుధవారం పూర్ణాహుతితో ముగిశాయి.ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాల, కొలువు నిర్వహించారు. యాగశాల వైదిక కార్యక్రమాల అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఆ తరువాత యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమంతో పవిత్రోత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకశ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రమేష్, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఆలయ అర్చకులు, ఆర్జితం ఇన్స్పెక్టర్ ధనశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నాపై పూరించిన

# కథనాలు అవాస్తవం :- రియల్టర్

## దమ్ముంటే నిరూపణ చేయాలి



ఎమ్మిగనూరు. అక్టోబర్ 30 (ఆంధ్ర పత్రిక) రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎదుగుదలకు ఓర్వలేని కొందరు వ్యక్తులు జర్నలిస్టులను అడ్డం పెట్టుకుని నాపై లేనిపోని ఆరోపణ పూరించిన కథనాలను అవాస్తవమని రీయల్టర్ చంద్ర శేఖర్ పేర్కొన్నారు. బుధవారం తన నివాసం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గత 40 సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఎదుర్కోలేక అనవసరంగా రాద్ధాంతం నాపై కుట్ర లు పన్నుతూ నన్ను దెబ్బ తీసే విధంగా భాస్కర్ల చంద్ర శేఖర్ అప్నా బజార్ చంద్ర శేఖర్ పేర్ల మీదుగా రెండు మూడు కథనాలను ప్రసారం చేసింది. కొన్ని ప్రసారాలు పేరు ప్రస్తావనలేకుండా మిగిలిన చానల్ లో నేరుగా పేరు ప్రస్తావనతో కథనాలు ప్రసారం చేశారు. నాపై కథనాల ప్రసారాన్ని ఒక్క ఆధారం నిరూపిస్తే ఏ శిక్షకైనా నేను సిద్ధం మని సవాల్ విసిరారు. నా పై పూరించిన కథనాలు నిరూపించడానికి రెండు మూడు రోజుల్లో నిరూపించ పోతే ప్రసారం చేసిన చానెల్ పై పరువు నష్టం దావా వేస్తానన్నారు. అందులో ఏ తప్పు చేయలేదు.

ఒక్క పుల్ల కూడ అందులో నిజం లేదు దమ్ముంటే నిరూపించాలన్నారు. నేనంటే మీడియా మిత్రులకు పగ ద్వేషం ఎలాంటి శత్రు బృందం లేదు కావాలని కొంతమంది కుట్రదారుల కుట్రలు పన్నుతున్నారని అనుమానం ఉందన్నారు. డబ్బులు ఇచ్చి వ్యాపారాలు చేయడమే కుట్ర, కబ్జా లు అయితే మరి నలభై సంవత్సరాలనుండి వ్యాపారాలు చేస్తున్నాను, అప్పుడు నా వెనకాల ఎవరున్నారని ఒక్క సారి ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నలభై సంవత్సరాలు లేని ఆరోపణలు ఈ నాలుగు సంవత్సరాలనుండి వస్తున్నాయి అంటే మీరే అర్థం చేసుకోవాలన్నారు.ఈ నాలుగు సంవత్సరాలనుండి వస్తున్న ఆరోపణలు కూడా అపోహలతోనే వస్తున్నాయి తప్ప నేను ఏ దాంట్లోను పాల్గొనలెదన్నారు.ఒక వ్యాపారస్థునిగా అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సన్నిహితంగా ఉంటున్నానని, అందులోని కొంతమంది నాయకులు తీసుకునే నిర్ణయాలను బట్టి నన్ను బాధ్యుడిని చేసి, నన్ను టార్గెట్ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు.నాపై లేని పోని ఆరోపణలు చేసి మీతో మిత్రత్వాన్ని మరింత దూరం పెంచొద్దని కోరారు.

# ఎపిలో కరువు మండలాలివే..

**అమరావతి, అక్టోబర్ 30 (ఆంధ్రపత్రిక) :** ఖరీఫ్ సీజన్ 2024కి సంబంధించి ఐదు జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా 54 మండలాలు కరువు ప్రభావితానికి గురయ్యాయని ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు ఆయా మండలాలను కరువు మండలాలుగా ప్రకటిస్తూ ఏపీ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. కర్నూలు, అనంతపురం శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో ఉన్న ఈ 54 మండలాల్లో వర్షపాతం సాధారణం కంటే చాలా తక్కువగా నమోదు కావడంతో ఈ దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని ఏపీ ప్రభుత్వం ఆ జీవోలో తెలి పింది. వీటిలోని 27 మండలాల్లో తీవ్రమైన దుర్భిక్షం ఉంటే.. మరో 27 మండలాల్లో దుర్భిక్ష పరిస్థితులు ఉన్నాయని పేర్కొంది. కలెక్టర్లు ఆయా జిల్లా గెజిట్‌లలో కరువు మండలాలను నో టిఫై చేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. అనంతపురం జిల్లాలోని నార్పల.. అనం తపురం శ్రీసత్యసాయి జిల్లాలోని తాడిమర్రి, ముదిగుబ్బ, తలుపుల.. అన్నమయ్య జిల్లా లోని గాలివీడు, చిన్నమండెం, సంబెపల్లె, టి.సుండుపల్లె, రాయచోటి, లక్కిరెడ్డి పల్లె, రామాపురం, వీర బల్లె, తంబళ్లపల్లె, గుర్రంకొండ, కలపడ, పీలేరు, కలికిరి, వాల్మీకిపురం, కురుబలకోట, పెద్దతిప్ప స ముద్రం, బి.కొత్తకోట, మదనపల్లె, నిమ్మనపల్లె.. చిత్తూరు జిల్లాలోని పెనుమూరు, యాదమర్రి, గుడి పాల మండలాలను తీవ్ర కరువు మండలాలుగా నోటిఫై చేశారు. కర్నూలు జిల్లాలోని కౌతాలం, పెద్దక డుబూరు.. అనంతపురం జిల్లాలోని విడపనకల్, యాడికి, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, రాప్తాడు.. శ్రీసత్యసాయి జిల్లాలోని కనగానిపల్లి, ధర్మవరం, నంబుల పులకుంట, గాండ్లపెంట, బుక్కపట్నం, రామగిరి, పరిగి.. చిత్తూరు జిల్లాలోని శ్రీరంగరాజపురం, చిత్తూరు, శాంతిపురం, రొంపిచర్ల, పూతల పట్టు, సోమల, పుంగనూరు, పలమనేరు, బైరెడ్డిపల్లె, వెంకటగిరికోట, గుడుపల్లె, కుప్పం, రామకుప్పం మండలాలను కరువు మండలాలుగా గుర్తించారు.

# స్టేటస్‌కో ఉన్నది షేర్లపైనా?

(మొదటిపేజీ తరువాయి)

శతాబ్దపు పెద్ద జోక్ అని వైఎస్ షర్మిల అన్నారు. కుటుంబంలో ఆస్తుల పంపకంలో జరుగుతున్న వివా దంపై మరోసారి ఆమె స్పందించారు. వందశాతం వాటాలు బదలాయిస్తామని ఎంవోయూపై వైఎస్ జగన్ సంతకం చేశారు. బెయిల్ రద్దవుతుందని సంతకం చేసినప్పుడు తెలియదా? అంటూ ఎద్దేవా చేశారు. 2021లో క్లాసిక్ రియాలిటీ, సందూర్, సరస్వతి షేర్లను ఎలా అమ్మారు? విజయమ్మకు రూ. 42 కోట్లకు షేర్లు ఎలా అమ్మారు? షేర్లు అమ్మడం స్టేటస్ కోను ఉల్లంఘించినట్లు కాదా? అంటూ ప్ర శ్నల వర్షం కురిపించారు. షేర్ల బదిలీకి, బెయిల్ రద్దుకు సంబంధం లేదని మీకు తెలుసు కాబట్టే షేర్ల ను విక్రయించి, సంతకాలు చేశారని ఆరోపించారు. షేర్లు విక్రయించి ఇప్పుడేమో రాజకీయాలు చేస్తు న్నారని మండిపడ్డారు. జగన్ బెయిల్‌కు వచ్చిన ఇబ్బందేమీ లేదని విజయమ్మకు తెలుసని అన్నారు. ఈడీ అటాచ్ చేసింది షేర్లు కాదని, రూ. 32 కోట్లు విలువైన కంపెనీ స్థిరాస్తి అని పేర్కొన్నారు. షేర్ల బద లాంపుపై ఎలాంటి ఆంక్షలు, అభ్యంతరాలు తనకు లేవని వెల్లడించారు. స్టేటస్‌కో ఉన్నది షేర్లపై కాదని తెలిపారు. గతంలోనూ ఎన్నో కంపెనీల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. అటాచ్ చేసిన వాటి షేర్లు, స్టాక్‌మార్కెట్‌లో ట్రేడింగ్, బదిలీలు మాత్రం ఆపలేదని అన్నారు. ఈడీ అటాచ్ చేసినందువల్ల షేర్ల బదిలీ చేయకూడదనడం హాస్యాస్పదమని షర్మిల తెలిపారు.

# ఈ-గవర్నెన్స్‌కు సహకారం అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న మానవ వనరులు, భూమి లభ్యత, వాతావరణ పరిస్థితులు వారికి వివరించారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ మేనేజింగ్ డైరక్టర్ రేచల్ స్కాఫ్‌ను కలిసి ఏపీలో పెట్టుబడుల అవకాశాలు పరిశీలించాల్సిం దిగా విజ్ఞప్తి చేశారు లోకేష్. "క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో ఆంధ్రప్రదేశ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ లక్ష్యాల సాధ నకు నాయకత్వం ఉపకరిస్తుంది. స్మార్ట్ గవర్నెన్స్ కోసం ఎపి ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రణాళికల అమలులో క్లౌడ్ సేవలు కీలక పాత్ర వహించే అవకా శాలున్నాయి. ఏఐ మిషన్ లెర్నింగ్‌లో మీరు చూపి స్తున్న శ్రద్ధ, నిబద్ధత ఏపీని ఎఐ ఇన్నొవేషన్ కేంద్రంగా మార్చాలన్న మా ఆశయానికి ఊతమిస్తాయి. ఆంధ్రప్ర దేశ్‌లో పబ్లిక్ సర్వీసెస్ డెలివరీ సిస్టమ్, డిజిటల్ గవర్నెన్స్ మెరుగుదల, ఈ-గవర్నెన్స్ కార్యక మాలకు సహకారం అందించాలి"అని కోరారు. పెప్సికో మాజీ ఛైర్మన్ సిఇఓ ఇంద్రానూయితో భేటీ అయ్యాను. చంద్రబాబు నేతృత్వంలో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు అమలుచేస్తూ వేగవంతమైన అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోందని వివరించారు. టెక్నాలజీ, తయారీరంగంలో విదేశీ పెట్టు బడులను ఆకర్షించడానికి ఏపీ ప్రభుత్వం చేప డుతున్న నిర్మాణాత్మక కృషిలో పెప్సికో భాగస్వాములు అవ్వాలని కోరారు. మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో ఏపీ ప్రభుత్వానికి సహక రించాలని విజ్ఞప్తి చేశారు. సేల్స్ ఫోర్స్ ఏఐ సీఈవో క్లారా షిహ్?తో భేటీ అయ్యారు. టెక్ స్టార్టప్‌ఎలకు ఏఐ టూల్స్, మెంటార్ షిప్ అందించాలని.. ఏఐ ఆధారిత పరిశ్రమల కోసం యువతకు శిక్షణ ఇవ్వాలని కోరారు. విద్యాసంస్థలతో సేల్స్ ఫోర్స్ సంస్థ భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. రేవేచర్ సిఇఓ అశ్విన్ భరత్‌తో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో టెక్ టాలెంట్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నెలకొ ల్పడానికి రేవేచర్ భాగస్వామ్యం వహించాలని కోరారు. రాష్ట్రంలో నైపుణ్య కార్యక్రమాలకు అనుగు ణంగా సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఇతర డిమాండ్ ఉన్న ఐటి నైపుణ్యాల్లో యువతకు శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని కోరారు.

# తితిదే ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు

(మొదటిపేజీ తరువాయి)

బీఆర్ నాయుడు నియమితులయ్యారు. 24 మంది సభ్యులతో తితిదే పాలకమండలి ఏర్పాటు కానుంది. ఈ మేరకు తితిదే అధికారిక ప్రకటన విడుదల చేసింది.

**తితిదే బోర్డు సభ్యులు వీరే..**

జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట ఎమ్మెల్యే),వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి (కోవూరు ఎమ్మెల్యే),ఎం.ఎస్ రాజు (మడకశిర ఎమ్మెల్యే),పనబాక లక్ష్మి (కేంద్ర మాజీ మంత్రి),జాస్తి పూర్ణ సాంబశివరావు,నన్నూరి నర్సిరెడ్డి (తెలంగాణ),శ్రీసదాశివరావు నన్నపనేని,కృష్ణమూర్తి ( తమిళనాడు),కోటేశ్వరరావు ,మల్లెల రాజశేఖర్ గౌడ్,జంగా కృష్ణమూర్తి,దర్శన్. ఆర్.ఎన్ (కర్ణాటక),జస్టిస్ హెచ్‌ఎల్ దత్ (కర్ణాటక), శాంతారామ్,పి.రామ్మూర్తి (తమిళనాడు),జానకీ దేవి తమ్మిశెట్టి,బూంగునూరు మహేందర్ రెడ్డి (తెలంగాణ),అనుగోలు రంగశ్రీ (తెలంగాణ),బూరగాపు ఆనందసాయి (తెలంగాణ),సుచిత్ర ఎల్ల (తెలంగాణ),నరేశ్‌కుమార్ ( కర్ణాటక),డా.అదిత్ దేశాయ్ (గుజరాత్),శ్రీసౌరబ్ హెచ్ బోరా (మహారాష్ట్ర).

# కెనడా ఆరోపణలు అవాస్తవం

(మొదటిపేజీ తరువాయి)

భారత ప్రభుత్వం కొట్టిపారేసింది. ఖలిస్తానీల ఏరివేత వెనుక అమిత్ షా పాత్ర లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. సిక్కు వేర్పాటువాదులను షా టార్గెట్ చేసిన విషయాన్ని కెనడా విదేశాంగ శాఖ మంత్రి డేవిడ్ మారిసన్ తొలుత అమెరికాకు చేరవేశారు. అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు పత్రికకు ఆ సమాచారం ఇచ్చింది తానే అని డేవిడ్ పార్లమెంటరీ ప్యానెల్ భేటీలో తెలిపారు. సిక్కు వేర్పాటువాదుల హత్యకు ప్లాన్ వేసిన వ్యక్తి షానేనా అని ఓ జర్నలిస్టు అడిగారని, అయితే ఆ వ్యక్తికి అవునని తాను సమాధానం ఇచ్చినట్లు మారిసన్ తెలిపారు.

# ఢిల్లీలో ఎపి భవన్ నిర్మాణం..

(మొదటిపేజీ తరువాయి)

రెండు రాష్ట్రాల అధికారులు చర్చించి భవన్ విభజన ఖరారు చేశారు. రెండు రాష్ట్రాల అధికారుల ప్రతిపాదనకు కేంద్ర హోం శాఖ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఉన్న భవనాలను కలిపి రెండు రాష్ట్రాలు వినియోగించుకుంటున్నాయి. కొత్త భవన్ నిర్మాణం చేపట్టాల్సి రావడంతో ఏపీ ప్రభుత్వం డిజైన్ల ప్రక్రియ మొదలు పెట్టింది. ప్రస్తుతం గోదావరి, స్వర్ణముఖి బ్లాక్, నర్సింగ్ హాస్టల్, పటౌడి హౌస్.. మూడు చోట్ల నిర్మాణానికి డిజైన్లు ఆహ్వానించింది. మూడు ప్రదేశాల్లో కలిపి మొత్తం 11.53 ఎకరాల్లో ఏపీ భవన్ నిర్మాణానికి రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ డిజైన్లు కోరింది. బుధవారం సాయంత్రం లోపు ఆసక్తి ఉన్న గుత్తేదారులు తమ 'ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్' ను సంబంధిత వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేయాలని నోటిఫికేషన్ ఇచ్చింది. నవంబర్ 28 లోపు తమ ప్రతిపాదనలు సమర్పించాలని రహ దారు లు, భవనాల శాఖ విజయవాడ సర్కిల్ ఎస్ఈ నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. కాగా ఢిల్లీ అశోకా రోడ్డుతో పాటు మాధవరావు సింథియా మార్గ్‌లో కలిపి రెండు రాష్ట్రాలకు 19.733 ఎకరాల భూమి ఉంది. ఇందులో తెలంగాణ వాటాగా 8.245 ఎకరాలు, ఏపీ వాటాగా11.536 ఎకరాలు కేటాయిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకుంది. తెలంగాణకు శబరి బ్లాక్‌లో 3.00 ఎకరాలు, పటౌడి హౌస్‌లో 5.245 ఎకరాలు కేటాయించారు. అలాగే ఏపీకి 5.781 ఎకరాల్లో ఉన్న గోదావరి బ్లాక్, స్వర్ణముఖి బ్లాక్‌ను కేటాయిస్తూ నిర్ణయించారు. అలాగే ఏపీకి నర్సింగ్ హాస్టల్‌లో 3. 359 ఎకరాలు, పటౌడి హౌస్ లో 2.396 ఎకరాలు కేటాయిస్తూ కేంద్ర హోంశాఖ ఉత్తర్వులిచ్చింది. ఈ ప్రతిపాదనకు రెండు రాష్ట్రాలు అంగీకారం తెలిపాయి. ఢిల్లీలో తెలుగువారికి చిరునామాగా నిలిచే ఏపీ భవన్ ఆస్తుల పంప కం ఎట్టకేలకు పూర్తి అయింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన తర్వాత ఆస్తుల పంపకం కొలిక్కి రాకపో వడంతో రెండు తెలుగు రాష్ట్రాలతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపింది. తాజాగా ఏపీ భవన్ విభజనపై కేంద్రహోంశాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర విభజన సమయంలోనే ఉమ్మడి ఆస్తులను ఏపీ, తెలంగాణకు 52:48 నిష్పత్తిలో పంచారు.

# పదేళ్ల పాలనలో చీకట్లు తొలగిపోయాయి..

**హైదరాబాద్,అక్టోబర్ 30 (ఆంధ్రపత్రిక):** దీపావళి పండుగను పురస్కరించకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గత పదేండ్ల విధ్వంసపు పాలనలోని చీకట్లు తొలగిపోయాయని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ప్రజా పాలనలో తెలంగాణ వెలుగులు విరజిమ్ముతుందని ముఖ్యమంత్రి ధీమా వెలిబుచ్చారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగను రాష్ట్రంలోని ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపు కోవాలని అన్నారు. ఈ దీపాల కాంతులతో ప్రతి ఇంటింటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. పర్యావరణానికి హాని కలిగించకుండా చిన్నా పెద్దలం దరూ పండుగ జరుపుకోవాలని, ప్రమాదాలకు తావు లేకుండా జాగ్రత్తలు పాటించడం ముఖ్యం.

# అయోధ్యలో అట్టహాసంగా దీపోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

ప్రమిదలతో సరయూ తీరం దేదీప్యమానంగా వెలిగిపోయింది. రామ మందిరం ప్రారంభమైన తర్వాత తొలిసారి వేడుకలు కావడంతో నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. గిన్నిస్ రికార్డుల్లోకెక్కేలా ఉత్సవాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. ఇందుకు సంబంధించి 55 ఘాట్‌లలో ఏర్పాటు చేసిన ప్రమిదలను ప్రత్యేక డ్రోన్లతో గిన్నిస్ ప్రతినిధులు లెక్కించారు. 25 లక్షల దీపాలను వెలిగించాలని లక్ష్యంగా పెట్టుకున్న నిర్వాహకులు.. దాదాపు 28 లక్షల ప్రమిదలను ముందస్తుగానే ఆర్డర్ చేశారు.రామమందిరంతోపాటు పరిసర ప్రాంతాలను దీపాలతో అలంకరించారు. దీపోత్సవ కార్యక్రమంలో 30వేల మంది వాలంటీర్లు పాల్గొన్నారు. ఓ ఘాట్ వద్ద 80వేల దీపాలతో స్వస్తిక్ ఆకారంలో దీపాలను వెలిగించారు.పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఆవు నెయ్యితో లక్షన్నర దీపాలను వెలిగించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ ప్రత్యేక పూజలు చేసి.. హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. మయన్మార్, నేపాల్, థాయిలాండ్, మలేసియా, కంబోడియా, ఇండోనేసియాకు చెందిన కళాకారులతో వేదిక వద్ద ప్రదర్శన నిర్వహించారు.ఘాట్‌ల వద్ద దాదాపు 5 నుంచి 6వేల మంది అతిథుల కోసం ఏర్పాట్లు చేశారు. లైవ్ కవరేజీ కోసం పెద్ద తెరలు ఏర్పాటు చేశారు. నగరం మొత్తం దాదాపు 10వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు.మొత్తంగా బాలరాముడు కొలువైన అయోధ్యలో దీపావళి సంబరాలు కన్నులపండువగా మొదలయ్యాయి. సరయూ నదీ తీరంలో ఎనిమిదేళ్లుగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'దీపోత్సవం' ఈసారి మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. అయోధ్యలో భవ్య రామాలయం నిర్మాణం జరిగిన తర్వాత జరిగిన తొలి దీపోత్సవం ఇదే కావడంతో అయోధ్య నగరం దీపకాంతులతో మెరిసిపోయింది. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 'దీపోత్సవ్'ను ప్రారంభించగా, భక్తులు ఏకకాలంలో 25 లక్షలకుపైగా దీపాలు వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. సరయూ నది ఘాట్‌లో 1,100 మంది హారతులు ఇవ్వడం ద్వారా మరో సరికొత్త రికార్డు కూడా సిద్ధమైంది. అయోధ్య పురవీధుల్లో



లక్షలాది జనవాహిన మధ్య రామలక్షణ వేషధారులు రథంపై ఊరేగగా, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా రథం లాగి తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. లేజర్ షోలు, డ్రోన్ షోలు, రామాయణ ఘట్టాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అయోధ్య మారుమోగింది. రామాలయ నిర్మాణం తర్వాత జరిగిన తొలి దీపోత్సవ్‌ను యోగి ఆదిత్యనాథ్ ప్రారంభిస్తూ, ఈనాటి దీపోత్సవ్ మనందరికీ గర్వకారణమని అన్నారు. ఇది మనమంతా జరుపుకుంటున్న 8వ దీపోత్సవమని చెప్పారు. ఎనిమిదేళ్ల క్రితం తొలి దీపోత్సవ్ జరుపుతున్నప్పుడు... యోగీజీ రామమందిరం నిర్మించదని ప్రతి ఒక్కరూ అడిగేవారని, రాముడు త్వరలోనే మనందరికీ ఆశీర్వదిస్తాడని ఆరోజు చెప్పడం జరిగిందని గుర్తుచేశారు. రామాలయ నిర్మాణం కలసాకారమై నందుకు ప్రధాని మోదీకి మనమంతా కృతజ్ఞతలు చెప్పుకోవాలని అన్నారు. యావద్దేశం కోవిడ్ మహమ్మారితో పోరాడుతున్న సమయంలో ప్రధాని అయోధ్యకు వచ్చిన రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. ఈరోజు అయోధ్య వెలిగిపోతోందని, ఇవాళ వెలుగుతున్నవి కేవలం దివ్వెలు కావని, సనాతన ధర్మ విశ్వాసని చెప్పారు. ఈరోజు మన కాశీ వెలిగిపో తోంది. భవ్య కాశీని ఈరోజు యావత్ ప్రపంచం చూస్తోందని గర్వంగా చెప్పారు.

# ఘనంగా సుబ్బరాజు పుట్టిన రోజు వేడుక

## దీర్ఘకాలిక రోగులకు పండ్లు పంపిణీ

**అయినవిల్లి,అక్టోబర్ 30 (ఆంధ్రపత్రిక):** మండలంలోని మాగం గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మరియు కేశవస్వామి సహకార సంఘం త్రిమేన్ కమిటీ మాజీ చైర్మన్ వేటుకూరి సుబ్బరాజు పుట్టిన రోజు వేడుకలు మాగం గ్రామంలో అత్యంత ఘనంగా నిర్వహించారు తొలుతగా అయన అభిమానులు పార్టీ నాయకులు గ్రామ ప్రజలు మద్య కేక్ కొసారు అనంతరం, అనంతరం. విలస గ్రామంలో ఉన్న దీర్ఘకాలిక రోగుల అసుపత్రి నందు ఉన్న లేప్రెసి రోగులకు , బోజనాలు,పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసారు ఈసందర్బంగా మాగం గ్రామ సర్పంచ్ కాశి వి.వి.సత్యనారాయణ మాట్లాడుతూ మాగం గ్రామంలో ప్రజల హృదలలో స్దిరాస్దాయిగా నిలచి గ్రామ ప్రజలలో మంచి సుస్దిరాస్దానం సంపాదించు కున్న వ్యక్తి సుబ్బరాజు అని అన్నారు అలాగే గ్రామ అభివృద్ధికి కుడా సుబ్బరాజు తనవంతు సహయ సహకారంతో అభివృద్ధి శక్తి వంశన లేకుండా కృషి చేస్తున్నారు అని అన్నారు పార్టి నాయకులు సహయ సహకారంతో మాగం గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజలలొ మంచి స్దానం సంపాదించుకొన్న ప్రజా నాయకుడు మనస్సున్న మహరాజు సుబ్బరాజు అని కొనియాడారు సుబ్బరాజు భవిష్యత్తులో ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకొవాలని ఆకాం



క్షించారు ఈకార్యక్రమంలొ సర్పంచ్ కాశీ వి.వి. సత్యనారాయణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయుకులు , తాటిపాక జోషి కుమార్ ,తాడినాటి శ్రీనివాస్, బోక్క నాగరాజు, వేటుకూరి కాశివిశ్వనాదరాజు, కన్నిడి సత్యనారాయణ మూర్తి, సంసాని శ్రీనివాస్, మద్దా సత్యనారాయణ, ,మట్టపర్తి నాగరాజు, అజ్జరపు ఎడుకొండలు పచ్చిమాల శ్రీనివాస్, పచ్చిమాల సంపద రావు,,పేనుమాల వీర వెంకన్న,,ఈరెళ్ల రామరావు,పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు, అదిక సంఖ్యలో పాల్గొన్నారు...

# ప్రజల జీవితంలో కొత్త వెలుగు నింపాలి..

(మొదటిపేజీ తరువాయి)

చేశారు."నరకాసుర వధ తర్వాత ఇంటింటా దీపాలు వెలిగించుకొని సంతోషంగా నిర్వహించుకొనే వెలుగుల పండుగ దీపావళి. ఒక దీపాన్ని వెలిగించడం ద్వారా మన చుట్టూ ఉన్న చీకట్లను పారద్రోలినట్లుగా.. సూపర్-6 హామీల్లో భాగంగా 'దీపం 2.0' పథకంతో ఈ దీపావళి పండు గను మరింత కాంతివంతం చేస్తున్నాం. తెలుగింటి ఆడబిడ్డల కళ్లల్లో ఆనం దం చూసేందుకు ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వ డమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం.అర్హులైన మహిళలు ఇప్పటికే ఈ పథకానికి దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇది ఎంతో సంతోషించదగిన విషయం. వారి నుంచి వస్తున్న స్పందనతో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసేలా స్ఫూర్తిని పొందుతున్నాం. ఈ ఆనంద దీపావళి.. రాష్ట్ర ప్రజల జీవితంలో కొత్త వెలుగులు నింపాలి" అని చంద్రబాబు ఆకాంక్షించారు.సూపర్ సిక్స్ హామిల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.ఈ మేరకు ఆయిల్ కంపెనీలకు చెక్కును అందచేశారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు పెట్రోలియం సంస్థలకు అందజేశారు. అమరావతిలోని సచివాలయంలో హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కా ర్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు ముఖ్య మంత్రి ఈ సబ్సిడీ మొత్తాన్ని అందించారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు అయ్యే రూ.2,684 కోట్ల ఖర్చుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో మొదటి ఉచిత సిలిండర్‌కు ఖర్చు అయ్యే రూ.894 కోట్లను పెట్రోలియం సంస్థలకు ప్రభుత్వం అందించింది. దీపం-2 పథకంలో భాగం గా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా అందించనుంది. మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుంది. 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్ని లబ్దిదారులకు కల్పించింది. గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్దిదారులు సిలిండర్‌కు వెచ్చించిన సొమ్ము వారి ఖాతాలో జమ కానుంది.

# బంగారం ధరలు పరుగులు

(మొదటిపేజీ తరువాయి)

ఆరంభం కావడం, ధనత్రయోదశి పండగలు వచ్చినా బంగారం కొనుగోళ్లు అంతంత మాత్రంగానే సాగాయి. బంగారం ధరలు స్థిరంగా ఉండడం లేదు. 80వేల మార్కును దాటిన తరవాత కిందికి దిగి రావడం లేదు. రాకుండా వ్యాపారులు కూడా తమవంతు యత్నాలు చేస్తున్నారు. మరోవైపు బంగారం ధర స్థిరంగా ఉన్నప్పటికీ, అటు వెండి ధరలు మాత్రం పెరిగాయి. ఇక కిలో వెండి ధర రూ. లక్షకు చేరుకుంది. పరిశ్రమల యూనిట్లు, నాణెపు తయారీ పరిశ్రమల నుంచి డిమాండ్ పెరగడంతో వెండి ధర పెరిగింది. పుత్తడి ధరలు పెరగడంతో గత సంవత్సరంతో పోలిస్తే అమ్మకాలు కనీసం 30 నుంచి 50 శాతం తగ్గుతాయని మార్కెట్ వర్గాల అంచనా. అయితే దీపావళి, ధంతేరస్ పర్వదినాల సందర్భంగా కొనుగోళ్లు పుంజుకుంటాయని ఆభరణాల పరిశ్రమ ఆశించింది. రికార్డు స్థాయిలో ఎగిసిన పుత్తడి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టడంతో కస్టమర్ల తాకిడి ఆశాజనకంగా వుంటుందని భావిస్తున్నారు. దేశీయంగా రిటైల్ మార్కెట్లో కూడా బంగారం పెరుగుతోంది. పెళ్లిళ్ల సీజన్‌లో పసిడి లాభాల సిరులు కురిపిస్తుందనే అంచనాల్లో ఉన్నారు. దీపావళి అంటే దివ్వెలు, వెలుగుల సంబరం మాత్రమేకాదు. పసిడి కాంతుల కళకళలు కూడా. దసరా, దీపావళి పండుగ సీజన్ వచ్చిందంటే నగల వ్యాపారులకు బోలెడన్ని ఆశలు. లక్ష్మిదేవిని పూజించడం ఎంత ముఖ్యంగా భావిస్తారో... దీంతో పాటు బంగారం గానీ, ఏదో ఒక కొత్త వస్తువు కొనడం కూడా అంతే ఆనవాయితీ వస్తున్న క్రమంలో వారికి భారీ అంచనాలే ఉన్నాయి. అయితే ఇటీవల రికార్డు స్థాయికి చేరిన పసిడి దరలు దీపావళి నాటికి దిగి వస్తాయా అని కొనుగోలుదారులు ఆశగా ఎదురుచూస్తోంటే.. కొనుగోళ్లతో తమ షాపులు కళకళ లాడతాయా లేదా అని వ్యాపారులు ఆందోళనప డుతున్నారు. కొనుగోలుదారులు దీపావళికి ఎంతో కొంత బంగారాన్ని తమ సొంతం చేసుకోవాలనే ఆలోచనలో ఉంటారు. అయితే ఆకాశాన్నంటిన ధరలు మరింత దిగిరాకపోతాయా అనే మీమాంసలో చాలా మంది కొనుగోలు దారులున్నారు. క్షణక్షణానికి మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో పుత్తడి ధర ఏ రోజు ఎంత పెరుగుతుందో.. ఎంత తగ్గుతుందో అంచనా వేయడం ఒకింత కష్టంగా మారింది. ఇదిలా ఉంటే అం తర్జాతీయ పరిస్థితులు, గ్లోబల్‌గా ఆర్థిక వ్యవస్థ మందగమనం, ట్రేడ్‌వార్ తది తర కారణాల రీత్యా మొత్తం వ్యాపారం తక్కువగా ఉంటుందని వ్యాపారులు అంటున్నారు. తక్కువ నుండి మధ్య స్థాయి వరకు జరిగే కొనుగోళ్లు తీవ్రంగా ప్రభావితమవుతాయని చెప్పారు. ధరలు పెరిగినా రానున్న పెళ్లిళ్ల సీజన్ కూడా తమకు కలిసి వస్తుందని భావిస్తున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు తీపికబురు

**హైదరాబాద్,అక్టోబర్ 30 (ఆంధ్రపత్రిక):** ప్రభు త్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దీపావళి సందర్భంగా తీపికబురు చెప్పింది. డీఏ 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరి గిన డీఏ 2022 జూలై ఒకటో తేదీ నుంచి వర్తించనున్నది. డిసెంబర్ ఒకటిన చెల్లించే నవంబర్ జీతంతో కలిపిన పెరిగిన డీఏ ప్రభు త్వం చెల్లించనున్నది. 2022 జులై ఒకటి నుంచి ఈ నెల వరకు డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనున్నది. సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు 10శాతం ప్రాన్ ఖాతాకు జమవు తాయి. సీపీఎస్ ఉద్యోగులకు మిగతా 90శాతం 17 వాయిదాల్లో చెల్లించనున్నారు. సీపీఎస్ ఉద్యోగులకు 2025 ఫిబ్రవరి నుంచి 17 వాయిదాల్లో చెల్లించినట్లు ప్రభుత్వ పేర్కొన్నది. జీపీఎఫ్ ఖాతాలు లేని ఫుల్‌టైమ్ కంటింజెంట్ ఉద్యోగులకు సైతం 17 వాయిదాల్లో చెల్లిం చనున్నది. రిటైర్డ్ ఉద్యోగులకు డీఏ బకాయిలను జనవరి నుంచి 17 వాయిదాల్లో జమ చేయనున్నది. నవంబరు జీతంతో కలిపి పెరిగిన డీఏ చెల్లింపులు చేయనున్నారు. 2022 జులై ఒకటి నుంచి 2024 అక్టోబర్ 31 వరకు డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలో జమ చేయను న్నారు.2025 మార్చి 31వ తేదీ లోపు పదవీ విరమణ చేసే ఉద్యోగులకు డీఏ బకాయిలు 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు 10 శాతం ప్రాన్ ఖాతాకు జమ చేస్తారు. 90 శాతం 2025 ఫిబ్రవరి నుంచి 17 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేయనున్నారు.

# 18ఏళ్ల యువతకు న్యాయం చేయలేరా..?

**- గతంలో పరిహారం ఇచ్చినప్పుడు వయస్సు లేదని కొందరి అన్యాయం చేశారు..?**

**- రెండేళ్ల క్రితం 18 ఏళ్ల వయస్సు లేదన్నారు..మరి ఇప్పుడు ..?**

**వి.ఆర్.పురం,అక్టోబర్ 30 (ఆంధ్రపత్రిక):** 2022లో నిర్వశితుల హౌస్ స్టేచర్ వేల్యూ వేయ డానికి అక్టోబర్‌లో నోటిఫికేషన్ వేసి 18ఏళ్ళు నిం డిన యువత కు వ్యక్తిగత పరిహారంకు అర్హతగా కటఫ్ తేదీ నిర్ణయం చేశారు. అది 2013 చట్టం లో ఎక్కడ ఉందొ అధికారులకె తెలియాలి.. 2013 చట్టాన్ని పాటించే అధికారులు. నోటిఫికేషన్ వేసిన ఏడాది కే దానికి ఆయుష్షు చెల్లిపో తున్నాదని తెలియదా..? ప్రభుత్వం తను కారణం చెప్పి ఇంకో ఏడాది దీనికి ప్రాణం పోయవచ్చు.. ఈ నిబంధన పాటించిన దాఖలాలు ఎక్కడైన కనిపించాయా..? అధికారులు ప్రజలకు మేలు కలిగే చట్టలు అమలు చేయాలంటే కష్టంగా ఉంటుందా..? ఇదే నిబంధనలు అమలు చేస్తే 18ఏళ్ళు అప్పుడు (2ఏళ్ల క్రింద ) నిండని వారికి ఎంత ఉపయోగం ఉంటుంది.. అది ఇక్కడ యువతీ యువకులకు ఎంత ఉపయోగం కాదా అది ఏ రాజకీయ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేన దాఖలాలు లేవు. ఇది ఎవరు అధికారం లో వున్నా వారికి అనుయుంచవచ్చు.. ఎవరు అధికారం లో వున్నా దీని గురించి ఎవరు పట్టించుకున్నట్టు లేదు.. పోనీ ఇళ్ల సొమ్మును ఇచ్చారా.. అంటే ఇంకా అది పురిటి నొప్పులు పడుతునే వుంది...ఫలితం వచ్చే సరికి ఎందరు పోవాలో..గతంలో దేవి పట్నం మండలం కానించి వి. ఆర్ పురం లోని కొన్ని గ్రామల్లో ఎందరో యువకులు ఆర్.అండ్.ఆర్( వ్యక్తి గత పరిహారం ) పరిహారం రాకుండా అన్యాయం ఐపోయారు.వారు ఎంత మంది నాయకులు అధికారులు చుట్టూ తిరిగిన ఫలితం లేదు.మరి ఇప్పుడు నమోదు కానీ 18ఏళ్ల యువత పరిస్థితి ఏమిటి..? ప్రభుత్వఅధికారులు 2013 చట్టం చెప్పిన ప్రకారం అన్నింట్లో.. కొన్ని రకాల పరిహారం ఇచ్చిన అడక్కుండా ఉండొచ్చు . కానీ నోటిఫికేషన్ లు వేసిఏళ్ళు గడుస్తున్నా అదే తరహాలో నడుస్తాం అంటే చట్టాలు చేసింది ఎందుకు ప్రజల్ని ఏడుపించుకోవడానికా..? గతంలో వయస్సు లేదని ఆర్. అండ్ ఆర్ ఇవ్వని వాడు బ్రతుకు తెరువు లేక బోరు బోరు మని ఏడుస్తున్నారు..చింతూరు. కూనవరం. వి. ఆర్ పురం. కుకునూర్. వేలేరుపాడు. ఎటపాక ముంపు గ్రామలలో ఎంతో మంది యువతి యువకులను అప్పుడు రెండేళ్ల క్రితం వయస్సు లేదని వ్యక్తి గత జాబితా లో నమోదు చేయని వారికి న్యాయం చేయడానికి ప్రజాప్రతినిధులు అధికారులు గట్టి గా ప్రయత్నం చేయాలని చేస్తారని ఆశ గా ఎదురు చూస్తున్నారు.

# అమెరికా అధ్యక్ష ఎన్నికలు..!

(మొదటిపేజీ తరువాయి)

మొత్తానికి ఆసక్తి ఉంటుంది. ప్రపంచంలోని అన్ని దేశాల నుంచి వెళ్లిన జనం అమెరికాలో జీవిస్తూ ఉంటారు. అందుకే అక్కడి ఎన్నికలపై ఎంతో ఉత్సుకత ఉంటుంది. అది రాను రాను పెరుగు తుంది. ఎందుకంటే అక్కడ స్థిరపడిన విదేశీయులు ఓటర్లుగా మార డమే కాదు.. ఇప్పుడు ఆ దేశాన్ని పరిపాలింటే వారిలో భాగం అవుతున్ననారు. ఈ విషయంలో భారతీయులు చాలా ముందు ఉన్నారు. ఒకటి, రెండు తరాలకిందట వెళ్లిన వారు అమెరికా పౌరు లుగా మారి నేరుగా పరిపాలన చేయడానికే పోటీ పడుతున్నారు. కమలాహ్యారిస్ అధ్యక్ష పదవికి అభ్యర్థిగా పోటీ చేస్తూండటం భారతీయ మూలాలున్నవారిని మరింత ఉద్వేగానికి గురి చేస్తోంది. అధ్యక్ష పదవికి పోటీ చేసేలా ఓ భారత మూలాలున్న నేత ఎదిగారంటే ఇక కింది స్థాయిలో వారు ఎంత ప్రభావిత స్థాయిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. కమలాహారిస్ భారతీయ మూలాలు ఉన్న మహిళ కావడంతో ఆమెవైపు దక్షిణ భారతానికి చెందిన వారు ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికాలో భారతీయులు ఎక్కువగా ఉండే డాలస్ వంటి ప్రాంతాల్లో తెలుగులో కూడా ప్రచార పోస్టర్లు వెలి శాయి. ప్రధాన పార్టీలు ఎన్నారైలను ఆకట్టుకునేందుకు ఇలా చేశా యి. ఇటీవల మెక్ డొనాల్డ్స్ లో పని చేసి ప్రచారం చేసిన ట్రంప్ ఓ భారతీయ అమెరికన్‌కు ఫ్రెంచ్ ఫైస్ అమ్మిన వీడియోను విస్తృతంగా ప్రచారం అయ్యేలా చేసుకున్నారు. భారత మూలాలున్న ఓటర్లు ఇప్పుడు అమెరికా లో కీలకంగా మారారు. అమెరికాలోని భారతీయుల్లో ఎక్కువ మంది డెమొక్రటిక్ పార్టీ, దాని అనుబంధ సంస్థలలో పని చేస్తున్నారు. ప్యూ సర్వే ప్రకారం 68 శాతం రిజిస్టర్డ్ భారతీయ అమెరికన్ ఓటర్లు డెమొక్రటిక్ పార్టీతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అనుబంధం కొనసాగిస్తున్నారు. కేవలం 29శాతం మాత్రమే రిపబ్లికన్ పార్టీకి మద్దతు పలుకుతున్నారు. అందుకే రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఎక్కువగా భారతీయ మూలాలున్న వారిని ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడే పుట్టి అక్కడే పెరిగిన వారికి పౌరసత్వం లభిస్తుంది. వారి తల్లిదండ్రులు ఏ దేశానికి చెందిన వారు అయినా అమెరికాలో పుడితే పౌరసత్వం తీసుకోవచ్చు. ఆటోమేటిక్‌గా నిబంధనల ప్రకారం వయసు రాగానే ఓటు హక్కు వస్తుంది. అలాగే గ్రీన్ కార్డు పొందిన వారికి కూడా ఓటు ఉంటుంది. ఇలా వేరేదేశాల్లో పుట్టి అమెరికాలో సెటిల్ అయిన వారికి పౌరసత్వం పొందిన వారికి అధ్యక్ష స్థానానికి పోటీ చేసే అవకాశం ఉండదు. కానీ రాష్ట్రాల్లో గవర్నర్ పోస్టుల వరకూ పోటీ చేయవచ్చు. మంత్రులుగా బాధ్యతలు తీసుకోవచ్చు. భారతీయులు ఈ అవకాశంతో కింది స్థాయి నుంచి ఎన్నికల్లో పోటీ చేసి పైకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ విధానాలు భారతీయుల్ని కొంత వరకు కలవరపాటుకు గురి చేస్తున్నాయి. అయితే గతంలో ఆయన అధ్యక్ష పదవిలో ఉన్నప్పుడు పెద్దగా ఇబ్బందులు ఎదురు కాలేదని ఈ సారి కూడా ఎదురు కావని చెప్పి రిపబ్లికన్ పార్టీ మద్దతుదారులు ప్రచారం చేస్తున్నారు. ఈ ఇద్దరిలో ఇండియన్స్ ఎవరి వైపు నిలబడతారన్నది ఎన్నికల ఫలితాల్లో తేలుతుంది.

## ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరు అందించడమే

# కూటమి లక్ష్యం



**అమరావతి, అక్టోబర్ 30 (ఆంధ్రప్రతిక) :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందనీ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే నిధులను ఇందు కోసం సద్వినియోగం చేసుకొందామన్నారు.బుధవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో జల్ జీవన్ మిషన్ పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా జల్ జీవన్ మిషన్ ద్వారా చేపట్టిన పనుల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ మాట్లాడుతూ.. ఈ శాఖ బాధ్యతలు చేపట్టిన తొలి రోజుల్లో జేజేఎంలో చేపట్టిన పనుల్లో లోపాలను గుర్తించాం.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ద్వారా రాష్ట్రానికి పంపించిన నిధులను గత ప్రభుత్వం ఏ దశలోనూ సక్రమంగా వినియోగించలేదని చెప్పుకొచ్చారు.ఇక, ఈ ప్రాజెక్ట్ ద్వారా చేపట్టిన పనుల్లో పైప్ లైన్లు కూడా నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా వేయలేదని సమీక్షల ద్వారా తేలిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పలు చోట్ల అసలు పనులే మొదలు కాలేదు.. వీటిని సరిదిద్దుతూ పనులు వేగవంతం చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకొంది.. జల్ జీవన్ మిషన్ పనులు సక్రమంగా చేపట్టడం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని ఇవ్వగలం.. ప్రభుత్వం ఎంత ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టబోతుందో.. ఇందుకు అనుసరించే ప్రణాళికలను తెలియజేసేందుకు ఆర్.డబ్ల్యూఎస్ విభాగానికి చెందిన ఎస్ఈలు, ఈఈలతో ఒక వర్క్ షాప్ నిర్వహించాలన్నారు. అదే విధంగా క్షేత్ర స్థాయి ఇంజినీరింగ్ సిబ్బందికి ఓరియెంటేషన్ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఎస్ఈలు, ఈఈలతో వర్క్ షాప్ ను వచ్చే నెల 8వ తేదీన నిర్వహించాలని నిర్ణయించారు.



## 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల

# ఎకానమీగా ఏపీ

**అమరావతి, అక్టోబర్ 30 (ఆంధ్రప్రతిక) :** విజన్ డాక్యుమెంట్ 2047కు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో నీతి ఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యం సమావేశమై చర్చించారు. అమరావతిలోని సచివాలయంలో జరిగిన ఈ భేటీలో నీతి ఆయోగ్‌కు సంబంధించిన సలహాదారు, డైరెక్టర్లతోపాటు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధనే లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047 ప్రణాళిక రూపొందించినట్లు సీఎం చంద్రబాబు వివరించారు.2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఏపీ అభివృద్ధే లక్ష్యంగా విజన్ డాక్యుమెంట్‌ను రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల స్థాయిలో రూపొందించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. వ్యవసాయం, ఆక్వా తదితర రంగాల్లో అభివృద్ధి సాధించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు సీఎం నీతిఆయోగ్ సీఈఓకు వివరించారు. పేదరిక నిర్మూలన, ఈజ్ ఆఫ్ లివింగ్, సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, డెమోగ్రాఫిక్ మేనేజిమెంట్, డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి గ్రోత్ ఇంజిన్లతో వృద్ధిరేటు సాధించేలా ఈ ప్రణాళికలు రూపొందాయని, వీటిని సమర్థంగా అమలు చేసేలా కార్యాచరణ చేసినట్లు సీఎం తెలిపారు.



ఆంధ్రప్రతిక ఫోటోలు: సి.హెచ్.విజయభాస్కర్

బుధవారం విజయవాడలోని కృష్ణానది ఒడ్డున ఉన్న పున్నమి ఘాట్ వద్ద పోలీసు సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎస్‌డీఆర్ఎఫ్ పెర్సోనల్ మాక్ డ్రిల్

## అనంత ప్రాజెక్టులకు

# బడ్జెట్ కేటాయించాలి

### సిపిఐ నేత రామకృష్ణ డిమాండ్



**అనంతపురం, అక్టోబర్ 30 (ఆంధ్రప్రతిక) :** అనంత ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయించాలని, సిపిఐ నేత రామకృష్ణ డిమాండ్ చేశారు. కరువు జిల్లాకు నీరు అందించే హంద్రీనీవాపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా యని సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. అనంతను పట్టించుకోకుండా అశ్రద్ధ చేస్తున్నారని మండిపడ్డారు. అనంతపురంలోని పార్టీ కార్యాలయంలో ప్రాజెక్టుల అంశంపై ఆయన మాట్లాడారు. నవంబర్‌లో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టులకు ఒక్కొక్కదానికి రూ.2 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. మంత్రి పయ్యావుల కేశవ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలో ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. రాష్ట్రానికి ప్రయోజనాలు చేకూర్చే పోలవరం ఎత్తు కుదించడానికి కేంద్రం ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ప్యాకేజీ డబ్బులు ఎగ్గొట్టడానికి కేంద్రం ఈ చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి రావాలని పిలుపునిచ్చారు. అలాగే పోలవరం బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో పోలవరం ప్రాజెక్టు అంశంపై విజయవాడలో సమావేశం కానున్నట్లు చెప్పారు.








బుధవారం దీపావళి సందర్భంగా క్రాకర్లను కొనుగోలు చేస్తున్న ప్రజలు

## రాజధాని అమరావతి నిర్మాణ డిజైన్లలో

# ఎలాంటి మార్పులు లేవు



**విజయవాడ, అక్టోబర్ 30 (ఆంధ్రప్రతిక) :** రాజధాని అమరావతి నిర్మాణ డిజైన్లలో ఎలాంటి మార్పులు లేవని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. నిర్మాణంలో ఏఐ టెక్నాలజీ వాడుతామని చెప్పారు.అమరావతి అభివృద్ధి పనుల కోసం నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31లోగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. పాత టెండర్ల కాలపరిమితి ముగిసినందున న్యాయపరమైన చిక్కులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. వచ్చే జనవరి నుంచి సీఆర్డీఏ ఆధ్వర్యంలో రాజధాని అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని పునరుద్ఘాటించారు.విజయవాడలోని అమరావతి కన్వెన్షన్ హాల్‌లో ప్రొఫైలింగ్ యాప్‌పై మెప్మా సిబ్బందికి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. పట్టణాలు, నగరాల్లో 28.56 లక్షల మంది మెప్మా సభ్యులు ఉన్నారని, డేటా అసమగ్రంగా ఉన్న నేపథ్యంలో వీరి సమాచారాన్ని పూర్తిస్థాయిలో సేకరించడమే ప్రొఫైలింగ్ యాప్ లక్ష్యమని చెప్పారు. యాప్ వల్ల వారి సంక్షేమం, అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఖజానా పూర్తిగా ఖాళీగా ఉన్నప్పటికీ అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు. ఐదేళ్లలో ప్రజల ఆదాయం రెట్టింపు కావాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి నారాయణ అభిప్రాయపడ్డారు.

## ఉచిత గ్యాస్ పథకం

# అమలు

### మహిళలకు ఏటా మూడు ఫ్రీ సిలిండర్లు

### ఆయిల్ కంపెనీలకు చెక్కు అందచేసిన చంద్రబాబు

### గ్యాస్ కనెక్షన్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు తీసుకెళ్లాలి

**అమరావతి, అక్టోబర్ 30 (ఆంధ్రప్రతిక) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తోంది. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించింది. ఇప్పటికీ కొందరికీ ఫ్రీ గ్యాస్ ఎలా తీసుకోవాలనే సందేహం కలుగుతుంది. ఏయే పత్రాలు ఇవ్వాలి..? అని అడుగుతున్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ కోసం ధరఖాస్తు దారుని వద్ద ఎల్పీజీ కనెక్షన్, ఆధార్ కార్డ్, తెల్ల రేషన్ కార్డు ఉండాలి. ఎప్పటిలాగే మొబైల్ నంబర్ ద్వారా గ్యాస్ బుకింగ్ చేయాల్సి ఉంటుంది. గ్యాస్ బుక్ చేసిన తర్వాత 24 గంటల్లో గ్రామాల్లో.. రెండు రోజుల్లో సిలిండర్ డెలివరీ అవుతుంది. ఒకవేళ సిలిండర్ డెలివరీ సమయంలో గ్యాస్ డెలివరీ ఏజెంట్ డబ్బులు తీసుకుంటే రెండురోజుల్లో లబ్ధిదారుల ఖాతాల్లో రూ.851 జమ అవుతుంది. గ్యాస్ కనెక్షన్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు తీసుకొని డీలర్ వద్దకెళ్లి ఈ-కేవైసీ చేయించుకోవాలి. ఈ కేవైసీ చేసిన తర్వాత రెండు, మూడు రోజుల్లో అప్ డేట్ అవుతుంది. ఆ లోపు సిలిండర్ వస్తే డబ్బులు చెల్లించాలి. కేవైసీ పూర్తయిన తర్వాత.. సిలిండర్‌కు లబ్దిదారుడు ఇచ్చిన నగదు వారి



ఖాతాలో జమ అవుతుంది. ఫ్రీ గ్యాస్ సిలిండర్‌కు సంబంధించి సమస్య ఉంటే 1967 నంబర్‌కు కాల్ చేయాలని అధికారులు సూచించారు. ఫస్ట్ సిలిండర్ మార్చి 31వ తేదీ లోపు బుక్ చేసుకోవాలి. రెండో సిలిండర్ జూలై 31వ తేదీ లోపు బుక్ చేయాలి.. చివరి సిలిండర్ నవంబర్ 30వ తేదీలోపు బుక్ చేయాల్సి ఉంటుంది. సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.ఈ మేరకు ఆయిల్ కంపెనీలకు చెక్కును అందచేశారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు పెట్రోలియం సంస్థలకు అందజేశారు. అమరావతిలోని సచివాలయంలో హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ సబ్సిడీ మొత్తాన్ని అందించారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు అయ్యే రూ.2,684 కోట్ల ఖర్చుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో మొదటి ఉచిత సిలిండర్‌కు ఖర్చు అయ్యే రూ.894 కోట్లను పెట్రోలియం సంస్థలకు ప్రభుత్వం అందించింది. దీపం-2 పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా అందించనుంది. మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుంది. 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్ని లబ్దిదారులకు కల్పించింది. గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్దిదారులు సిలిండర్‌కు వెచ్చించిన సొమ్ము వారి ఖాతాలో జమ కానుంది.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com